Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 74 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 05 సెప్టెంబర్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్: చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...



2వ

# ఎపిలో యూనివర్సల్ హెల్త్ స్కీమ్

ఒక్కో కుటుంబానికి 25లక్షల ఉచిత బీమా

రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య భరోసా

ఆయుష్మాన్ భారత్ -ఎన్టీఆర్ వైద్య సేవాపథకం ద్వారా అమలు

2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు

పిపిపి విధానంలో కొత్తగా పది వైద్య కళాశాలల ఏర్పాటు

ఎపిఒ కేబినేట్ కీలక నిర్ణయాలు

2వ

రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.25లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి ఆమోదముద్ర వేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలయ్యేలా నిర్ణయం తీసుకుంది.

జగన్‌కు సన్నిహితుడు విజయానందరెడ్డి..

# క్లీనర్ నుంచి బడా స్మగ్లర్‌గా..

మద్యం కుంభకోణంలో ఆయన పాత్రపై ఆరా

చిత్తూరులోని ఇల్లు, కార్యాలయంలో సిట్ సోదాలు



చిత్తూరు: ఎంసీ విజయానందరెడ్డి.. మాజీ ముఖ్యమంత్రి జగన్, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డికి సన్నిహితుడు. జగన్ ఈయన ఇంట్లో బసచేస్తారు కూడా! ఎర్రచందనం అక్రమ రవాణా నేరంలో 2014లో నాటి తెలుగుదేశం ప్రభుత్వం పీడీ యాక్టు ప్రయోగించి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి పంపితే ఈయన్ను చెవిరెడ్డి భాస్కరరెడ్డి పరామర్శించారు. జగన్ పర్యటనలప్పుడు చిత్తూరులో కోట్ల రూపాయలు వెదజల్లుతారు. పండగలొస్తే చిత్తూరు నియోజకవర్గ ప్రజలకు లక్షల రూపాయల కానుకలు పంపిణీ చేస్తుంటారు. ఎర్రచందనం అక్రమరవాణాతోనే ఈ సంపదంతా పోగేసుకున్నారు. దీనిపై తనమీద 12 కేసులున్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లోనే తెలిపారు. కల్తీ మద్యంపైనా సీఐడీ గతంలో ఓ కేసు నమోదుచేసింది. లారీ క్లీనర్‌గా ప్రస్థానం ప్రారంభించిన ఆయన.. గత ఎన్నికల్లో సిటింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును కాదని టికెట్ దక్కించుకున్నారు. వైకాపా అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. మద్యం రవాణాలోనూ ఈయన ప్రమేయం ఉందని సిట్ భావించి.. ఈ వారం మొదట్లో విజయవాడ పిలిచి విచారించింది. తాజాగా బుధవారం చిత్తూరు నగరం బీవీరెడ్డి కాలనీలోని ఆయన ఇల్లు, కార్యాలయంలో సోదాలు చేశారు. విజయానందరెడ్డి ఇంటి చిరునామాతో కంపెనీ ఉండటంపైనా దర్యాప్తు చేపట్టారు.



2వ

## తక్షన సాయం అందించి రాష్ట్రాన్ని ఆదుకోండి

వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

దాదాపు రూ.5,018 కోట్ల

విలువైన నష్టం వాటిల్లింది

కేంద్రహోంమంత్రి అమిత్ షా,నిర్మలా సీతారామన్‌లకు వినతి

తక్షణ సాయం అందించాలని కోరిన మంత్రులు భట్టి, తుమ్మల



2వ

## యూరియా కోసం ఆందోళన

గ్రోమోర్ సెంటర్‌పై రైతుల దాడి

ఉద్రిక్తత చోటు చేసుకుంది. క్యూలో ఉన్నవారికి మధ్యాహ్నం తర్వాత యూరియా ఇస్తామన్న సిబ్బంది.. ఇవ్వకపోవడంతో ఆగ్రహం



2వ

## విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

కామారెడ్డి వరదల్లో అధికారుల కృషి ప్రశంసనీయం

నష్టానికి సంబంధించి నివేదికలు సిద్ధంచేయాలి

కేంద్రం నుంచి సాయం అందేలా చూడాలి

యూరియా కోసం పడిగాపులు పడకుండా చూడండి

కామారెడ్డిలో అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

కొడంగల్ ఎంతో ..నాకు కామారెడ్డి కూడా అంతే ఇళ్లు కోల్పోయిన వారికి కొత్త ఇళ్లు కట్టిస్తాం నష్టపోయిన రైతులను ఆదుకుంటాం నష్టపోయిన విద్యార్థులకు భరోసా జలమయమైన కామారెడ్డి జిఆర్ కాలనీలో పర్యటన భాధిత ప్రజలతో చర్చించిన సిఎం రేవంత్

## తదుపరి తరం సంస్కరణలు అవసరం

అందుకే జిఎస్టీ సంస్కరణలకు శ్రీకారం

హెయిర్ పిన్స్ కూడా తెప్పించుకోవడం మానాలి

లక్షకోట్ల వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్నాం

గతంలో చాక్లెట్లపై 21శాతం పన్నులు వేశారు

ఇవన్నీ తగ్గించుకోగలిగితేనే స్వావలంబన సాధ్యం

జాతీయ అవార్డు గ్రహీత టీచర్లతో ప్రధాని మోడీ



2వ



2వ

భారీగా తరలివచ్చిన భక్తజనం

ఖైరతాబాద్ మహాగణపతి వద్ద

## భక్తజనసంద్రం



2వ

## కుటుంబ కలహాలతో వ్యక్తి దారుణం

ముగ్గురు పిల్లలను చంపి ఆత్మహత్య

తన ముగ్గురు పిల్లలపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కిరాతక తండ్రి.. అప్పై తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# తక్షన సాయం అందించి రాష్ట్రాన్ని ఆదుకోండి



న్యూఢిలీ: ఇటీవలి వర్షాలు వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి తగన సాయాన్ని అందించాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, నిర్మాలా సీతరామన్‌లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు, పంట నష్టం గురించి అమిత్ షాకు వీరు వివరించారు. ఆగస్టు 25-28 మద్య కురిసిన వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణ, అత్యవసర మరమ్మతులకు నిధులు ఇవ్వాలని కోరారు. పంటలు, ప్రజల ఆస్తులు, రహదారులు, చెరువులకు జరిగిన నష్టంపై వివరణ ఇచ్చారు. దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం జరిగిందని, రాష్ట్రానికి విపత్తు నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం మంత్రిని కోరారు. గతేడాది సెప్టెంబర్‌లో వరదల వల్ల రూ.11,713 కోట్ల నష్టం జరిగితే.. రూ.416.80 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. కేంద్రం మరిన్ని విపత్తు నిధులు ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులు, రుణాలు తదితర అంశాలపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి విన్నవించారు. పామాయిల్‌పై తగ్గించిన సుంకాల వల్ల రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతారని వివరించినట్టు- మంత్రులు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యాసంస్థలకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనాలను వివరించనున్నట్టు చెప్పారు.

తాజా భారీ వర్షాలు, వరదలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అయిన నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ-ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితులను వివరించారు. మధ్యాహ్నం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సమావేశమైన భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, లోన్ రీస్ట్రక్చరింగ్ అంశాలపై చర్చించారు. అంతేకాదు, తెలంగాణలో విస్తారంగా పండించే పామాయిల్‌పై విధిస్తున్న సుంకాలను తగ్గించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలన్న విజ్ఞప్తులను కూడా నిర్మల సీతారామన్ దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలో వరదల వల్ల జరిగిన భారీ నష్టాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లి, కేంద్రం నుంచి సహకారం కోరామని భట్టి తెలిపారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణలో వందేళ్లలో ఎన్నడూ లేని విధంగా వర్షపాతం నమోదైందని, దాంతో రహదారులు, పంటలు, ఆస్తులకు

విపరీత నష్టం జరిగిందని పేర్కొన్నారు. మొన్న ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేశారు. ఇవాళ ప్రత్యక్షంగా పర్యటించారు. ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకు అందజేసామని అన్నారు.

త్వరలో పూర్తి నివేదికను కూడా సమర్పిస్తాం అని తెలిపారు. అలాగే, గతంలోనూ వరదల సమయంలో కేంద్ర బృందాలు వచ్చి పర్యటించినప్పటికీ, ప్రత్యేకంగా ఎలాంటి వరద సాయం రాష్ట్రానికి అందలేదని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం ప్రత్యేక గ్రాంట్లు ఇస్తోంది. అదే విధంగా తెలంగాణకు కూడా ప్రత్యేక గ్రాంట్ కేటాయించాలి. వరదల కారణంగా ఇప్పటివరకు జరిగిన నష్టం సుమారు రూ.5 వేల కోట్లు-. ఈ ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకి అందజేసామని తుమ్మల స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రుల ఈ ఢిల్లీ పర్యటనపై అన్ని వర్గాల దృష్టి సారించింది. వరద నష్టంపై కేంద్రం స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అన్న ఆసక్తి నెలకొంది.

# విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి



కామారెడ్డి: వరదలు, విపత్తుల సమయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇటీవల కురిసిన వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పంటలకు, ఆస్తులకు తీవ్ర నష్టం చేకూరిందన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి వణికిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడంతో పాటు వరద బాధితులను సీఎం రేవంత్ పరామర్శించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి.. పంట, ఆస్తి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించడం ద్వారా వరదల వల్ల ఎక్కువ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో పాల్గొన్నాయని తెలిపారు. సమస్య వచ్చినప్పుడు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరదలతో నష్టపోయిన అన్ని నియోజకవర్గాలకు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం వరద నష్టం వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, వైద్యం, ప్రాజెక్టులపై ప్రణాళిక ప్రకారం పని చేయాలని చెప్పారు. యూరియా సరఫరాలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరద నష్టం ఎక్కువగా జరగకుండా అప్రమత్తమై, సరైన సమయంలో స్పందించి చర్యలు చేపట్టిన అధికారులను ఆయన అభినందించారు. పరిపాలనా సౌలభ్యం కోసం వివిధ శాఖలను ఏర్పాటు- చేసుకున్నామని తెలిపారు. క్రైసిస్ మేనేజ్మెంట్ సమయంలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో వ్యవహరించాలని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పకడ్బందీగా అమలు చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇంచార్జ్ మంత్రి సీతక్క ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సమీక్షలో సీతక్క దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్‌ను రాబట్టుకోవాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత ప్రణాళికలు రూపొందించడానికి అధికారులు కృషి చేయాలని సీఎం వివరించారు. యూరియా రైతులు ఎక్కువ సేపు లైన్లో నిలబడి అలిసిపోతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలిసిపోవడం వల్ల అసలు యూరియా లేదని చెప్తున్నారని పేర్కొన్నారు. యూరియా సరిపడా అందుబాటులో ఉందని చెప్పుకొచ్చారు. అందరూ ఒకే దగ్గర ఉండేసరికి యూరియా కోసం ఉన్న లైన్ పెద్దగా కనిపిస్తుందని స్పష్టం చేశారు. లైన్లో చివర ఉన్న వారికి యూరియా ఇవ్వాలంటే 8 గంటల సమయం పడుతుందని వివరించారు. ఆ 8 గంటలు లైన్లో నిలబడలేక, సహనం కోల్పోయి.. ధర్నాలు చేస్తున్నారని అన్నారు. రైతులను ఎవరో ఒకరు తీసుకెళ్లి కావాలనే రోడ్ల మీద కూర్చో పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అలా కాకుండా వారికి టోకెన్లు ఇచ్చి సమయానికి యూరియా సరఫరా చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో

పాటు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్, సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

**కొడంగల్ ఎంతో ..నాకు కామారెడ్డి కూడా అంతే**

కామారెడ్డి: నేను ఆనాడు చెప్పా.. ఈనాడు చెబుతున్నా.. నా సొంత నియోజకవర్గం కొడంగల్ కు ఎంత సాయం చేస్తానో.. కామారెడ్డికి అంతే సాయం చేస్తానన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కామారెడ్డి తనకు సొంత నియోజకవర్గం లాంటిదని సీఎం చెప్పారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి జిల్లా అతలాకుతలం అయిన విషయం తెలిసిందే. భారీ వరదకు కామారెడ్డిలోని పలు కాలనీలు నీట మునిగాయి. వేల ఎకరాల పంట వరదలకు కొట్టుకుపోయింది. వర్షం, వరదలతో అల్లాడిపోయిన వరద బాధితులను పరామర్శించేందుకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. వరదలకు పూర్తిగా జలమయమైన జీఆర్ కాలనీని సందర్శించారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా వరద బాధితులతో మాట్లాడి.. వారి సాదకబాదకాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లా ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చామని.. అధికారులు అప్రమత్తంగా ఉండటం వల్లే ఆస్తినష్టం జరిగినా ప్రాణనష్టం తగ్గించగలిగామన్నారు. వరదలు రాగానే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందిగా ఇంచార్జ మంత్రి సీతక్కను, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కర్‌తో పాటు- స్థానిక ఎమ్మెల్యేలను ఆదేశించానని.. ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు చేశానని చెప్పారు. అయినప్పటికీ ప్రత్యక్షంగా మీ సమస్యలు తెలుసుకోవాలని ఇక్కడికి వచ్చానన్నారు. పూర్తి స్థాయి వరద నష్టంతో పాటు- మళ్లీ ఇలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించానని తెలిపారు. మీ సమస్యల పరిష్కారానికి వంద శాతం ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. వరదల్లో కొట్టుకుపోయిన విద్యార్థుల పుస్తకాలు, ఇతర సామాగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు, పశు సంపదను కోల్పోయిన వారికి సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ధైర్యంగా ఉండండి.. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని వరద బాధితులకు భరోసా కల్పించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా ఇండ్లు కూలిపోయిన వాళ్లకు ఇండ్లిస్తామని హామీ ఇచ్చారు. కామారెడ్డిలోని ఏ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీలో వరద ప్రభావం ఎక్కువగా ఉందని పరిశీలనలో సీఎం గుర్తించారు. తాము పరామర్శించుడు మాత్రమే కాదని సాయం చేస్తామని వరద బాధితుల్లో సీఎం ధైర్యం నింపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలన్నీ వంద శాతం పరిష్కరిస్తామని చెప్పారు. ప్రైవేట్ స్కూల్ పిల్లలు నష్టపోయి ఉంటే ఆదుకుంటామని అన్నారు. వందేళ్లలో రానంత వరద వచ్చిందని, ఆదుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు నాయకులు తోడుగా ఉండాలని, భారీ వరదలకు పోచారం ప్రాజెక్టు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడిందని వరద బాధితులను ఉద్దేశించి సీఎం రేవంత్ ప్రసంగించారు. పంట నష్టంపై నివేదిక రాగానే ఆర్థిక సాయం అందిస్తామని సీఎం రేవంత్ రైతులకు హామీ ఇచ్చారు. బుడిగిడ గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను సీఎం పరిశీలించారు. లింగంపేట దగ్గర వరదకు కొట్టుకుపోయిన బ్రిడ్జిని సీఎం పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి

పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. వరద నష్టంపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించనున్నారు.

# తదుపరి తరం సంస్కరణలు అవసరం



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలకు దీపావళి గిఫ్ట్ ఇచ్చామన్నారు. దీంతో దీపావళికి ముందే దేశ ప్రజల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. దీపావళి, చత్ పూజకు ముందే దేశ ప్రజలకు డబుల్ దమాకా ఇస్తామని ఆగస్ట్ 15 సందర్భంగా ఎర్రకోట నుంచి హామీ ఇచ్చాను.. మాట ఇచ్చినట్లుగానే దీపావళికి ముందే ప్రజలకు గిఫ్ట్ ఇచ్చానన్నారు. వస్తు-సేవల పన్ను రేట్లలో సంస్కరణలపై ప్రధాని మోడీ స్పందించారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించామని, ఇందుకు అనుగుణంగానే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. దీపావళి, ఛత్‌పూజకు ముందే ప్రజలకు రెట్టింపు ఆనందం ఉంటుందని హామీ ఇచ్చామని.. చెప్పినట్లుగానే ప్రజలకు సంతోషకరమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. జాతీయ అవార్డులు పొందిన టీచర్లను ఉద్దేశించి మాట్లాడిన మోదీ పన్నులపై కాంగ్రెస్ అనుసరించిన తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చిన్నారుల చాక్లెట్ల నుంచీ ప్రతి వస్తువుపైనా భారీగా పన్ను వసూలు చేసిందన్నారు. ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే మా ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించానని.. అందుకే జీఎస్టీ పన్ను విధానంలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కొత్త సంస్కరణల వల్ల ఆత్మనిర్భర భారత్ లక్ష్యం మరింత ముందే సాకారం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. జీఎస్టీ శ్లాబుల సవరణలతో అందరికీ ప్రయోజనం ఉంటుందని.. సమయాన్ని బట్టి సంస్కరణలు అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతదేశ స్వాతంత్య్రం తర్వాత జీఎస్టీ సంస్కరణలు అతిపెద్ద నిర్ణయంగా అభివర్ణించారు. సంస్కరణలతో జీఎస్టీ పన్ను విధానం మరింత సులభతరంగా, పారదర్శకంగా మారింద న్నారు. జీఎస్టీ సంస్కరణలు దేశానికి మద్దతు, వృద్ధికి డబుల్ డోస్ అని అభివర్ణించారు. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థకు సరళమైన పన్ను వ్యవస్థ, జీవన నాణ్యతను మెరుగుపరచడం, వినియోగం మరియు వృద్ధిని పెంచడం, వ్యాపార సౌలభ్యత, సహకార సమాఖ్యవాదం అనే ఐదు రత్నాలను జోడించాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సరైన సమయంలో మార్పులు అవసరమని.. అలా అయితేనే ప్రపంచంలో మన దేశాన్ని సరైన స్థానంలో నిలబెట్టొచ్చన్నారు. సెప్టెంబర్ 22న అంటే నవరాత్రి మొదటి రోజున జీఎస్టీ తదుపరి తరం సంస్కరణలు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. కాగా, జీఎస్టీ-లో భారీ సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇప్పటివరకూ 5, 12, 18, 28 శాతాల్లో నాలుగు రకాలుగా ఉన్న జీఎస్టీ ట్యాక్స్ స్లాబ్‌లను ఇకపై 5 శాతం, 18 శాతం స్లాబ్‌లకే పరిమితం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ హయాంలో భారీగా పన్నులు వేశారు. చిన్నారుల చాక్లెట్లపైనా 21శాతం పన్ను వసూలు చేశారు. నేనే ఆ పని చేసివుంటే.. నాపై తీవ్ర విమర్శలు చేసేవారు. మా ప్రభుత్వ విధానం మాత్రం ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే. నవరాత్రి తొలి

రోజు నుంచే జీఎస్టీ కొత్త రేట్లు- అమల్లోకి రానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా ఆర్థిక వ్యవస్థకు కొత్తగా పంచరత్నాలను జోడించాం. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో పేదలు, మధ్యతరగతి, మహిళలు, విద్యార్థులు, రైతులు, యువత.. ప్రతిఒక్కరికీ ప్రయోజనం ఉంటుంది. వీటివల్ల మరింత ముందుగానే ఆత్మనిర్భర భారత్ సాకారమవుతుంది. హెయిర్‌క్లిప్‌లు కూడా విదేశాల నుంచి తెచ్చుకునే విధానం మారాలి. ప్రస్తుతం రూ.లక్ష కోట్ల విలువైన వంటనూనె దిగుమతి చేసుకుంటున్నాం. ఇంత మొత్తం బయటకు వెళ్లకుండా ఆపగలిగితే ఎన్నో పాఠశాలలు నిర్మించుకోవచ్చు. చంద్రయాన్ విజయంతో శాస్త్రవేత్తలు కావాలనే కాంక్ష మన విద్యార్థుల్లో పెరిగింది. నూతన ఆవిష్కరణలకు సమయం ఆసన్నమైంది. టీచర్లు విద్యాబుద్ధులు నేర్పడమే కాదు.. యువతరానికి దారి చూపాలి. చిన్నారుల్లో డిజిటల్ దుష్ప్రభావాన్ని కూడా తగ్గించే బాధ్యత మనపై ఉంది. గ్యాంబ్లింగ్ విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. గాంధీజీ నినాదం స్వదేశీ.. దాన్ని అందరం అమలు చేద్దాం. దేశీయ ఉత్పత్తుల వినియోగంతో దేశ రూపురేఖలు మారిపోతాయి. మేడిన్ ఇండియాపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించాలి. మనదేశంలో తయారైన వస్తువులనే వాడాలి.



# యూరియా కోసం ఆందోలన

## గ్రోమోర్ సెంటర్‌పై రైతుల దాడి

మహబూబాబాద్: యూరియ కోసం ఆందోళనకి దిగిన రైతులు మహబూబాబాద్‌లో గ్రోమోర్ సెంటర్‌పై రాళ్ల దాడి చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. క్యూలో ఉన్నవారికి మధ్యాహ్నం తర్వాత యూరియా ఇస్తామన్న సిబ్బంది.. ఇవ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు గోదాంపై

దాడి చేసి యూరియా బస్తాలు ఎత్తుకెళ్లారు. యూరియా స్టాక్ ఉన్నప్పటికీ విక్రయించలేదని రైతులు ఆరోపించారు. గ్రోమోర్ సెంటర్ ముందు కర్రలు వేసి నిప్పు పెట్టారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు... యూరియా బస్తాలు తీసుకెళ్తున్న రైతులను అడ్డుకున్నారు.

# ఎపిలో యూనివర్సల్ హెల్త్ స్కీమ్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఆమోదముద్ర వేసింది. ఆయుష్మాన్ భారత్ - ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద ఈ పాలసీని అమలు చేయనున్నారు. ఈ విధానం ద్వారా, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స అందిస్తారు. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి హెల్త్ పాలసీ వర్తించేలా చర్యలు చేపట్టనుంది. . రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.25లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి ఆమోదముద్ర వేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలయ్యేలా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా అందేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందేలా ఎన్టీఆర్ వైద్యసేవ హైబ్రిడ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. మొత్తం 3,257 చికిత్సలను హైబ్రిడ్ విధానంలో ఉచితంగా అందించనుంది. కేవలం ఆరు గంటల్లోనే వైద్య చికిత్సలకు అనుమతులు ఇచ్చేలా ప్రీ ఆథరైజేషన్ మేనేజ్‌మెంట్ చేయనున్నారు. రూ.2.5 లక్షలలోపు వైద్య చికిత్సల క్లెయిమ్‌లు ఇన్సూరెన్స్ కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానం రూపొందించారు. రూ.2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వ్యయాన్ని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ భరించనుంది. 1.43 కోట్ల పేద కుటుంబాలు, 20 లక్షల మంది ఇతర కుటుంబాలకూ వర్తించేలా నూతన విధానాన్ని తీసుకొస్తున్నారు. మరోవైపు కొత్త వైద్యశాలల విషయంలోనూ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల,

పార్వతీపురంలో వైద్య కళాశాలలు ఏర్పాటు-చేయనున్నారు. ఈ మేరకు ఆర్ఎఫ్‌పీ జారీ చేసేందుకు మంత్రివర్గం అనుమతి ఇచ్చింది.

# కుటుంబ కలహాలతో వ్యక్తి దారుణం

## ముగ్గురు పిల్లలను చంపి ఆత్మహత్య



నాగర్‌కర్నూల్:నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘోరం జరిగింది. తన ముగ్గురు పిల్లలపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కిరాతక తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా యర్రగొండపాలేం మండలం పెద్దబోయపల్లికి చెందిన గుత్తా వెంకటేశ్వర్లు, దీపిక దంపతులు. వీరికి కుమార్తెలు మోక్షిత (8), వర్షిణి (6), శివధ(4) ఉన్నారు. భార్యతో కలహాల నేపథ్యంలో గత నెల 30న కుమార్తెలు, కుమారుడిని తీసుకుని వెంకటేశ్వర్లు శ్రీశైలం వెళ్లాడు. అక్కడి నుంచి అదేరోజు రాత్రి పిల్లలను తీసుకుని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం హాజీపూర్‌కు వెళ్లాడు. 31న ఉప్పునుంతల మండలం సూర్యతండా సమీపంలో చిన్నకుమార్తె వర్షిణి, కుమారుడు శివధర్మపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఆ తర్వాత కల్వకుర్తి మండలం తాండ్ర సమీపంలో పెద్దకుమార్తె మోక్షితను కూడా అదే తరహాలో చంపేశాడు. అనంతరం కల్వకుర్తి పట్టణానికి వెళ్లి పురుగుల మందు కొనుగోలు చేసి తాగాడు. వెల్దండ మండలం పెద్దాపూర్ శివారు బూరకుంట వద్ద బుధవారం ఉదయం వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యమైంది. వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యం కావడంతో అతడి సోదరుడు మల్లికార్జునరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్దండ ఎస్సై కురుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు చిన్నారుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. సీసీ కెమెరాలు పరిశీలించారు. దర్యాప్తులో భాగంగా హైదరాబాద్-శ్రీశైలం జాతీయరహదారికి ఇరువైపులా ప్రత్యేక బృందాలు గాలింపు కొనసాగించాయి. ఈ క్రమంలో కాలిపోయిన స్థితిలో చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యాయి.

# ఖైరతాబాద్ మహాగణపతి వద్ద భక్తజనసంద్రం

## భారీగా తరలివచ్చిన భక్తజనం



హైదరాబాద్: ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకునేం దుకు లక్షలాదిగా భక్తులు పోటెత్తారు. దర్శనానికి చివరి రోజు కావడంతో గురువారం సాయంత్రం భక్తులు తరలివస్తుండటంతో ఖైరతాబాద్ పరిసరాలు భక్త జనసంద్రంగా మారాయి. ముందస్తు నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా బడా గణేశ్ దర్శనానికి గురువారం రాత్రి 11 గంటల వరకు క్యూలైన్‌లో ఉన్న భక్తులను మాత్రమే అనుమతించారు. శుక్రవారం నిమజ్జన ఏర్పాట్లు చేసేయాల్సి ఉన్నందున దర్శనానికి అవకాశం లేదని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. దర్శనానికి కొన్ని గంటల సమయం మాత్రమే ఉండటంతో భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో వీఐపీ దర్శనాలు నిలిపివేశారు. క్యూలైన్‌లో ఉన్న వారినే అనుమతించారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో భక్తులు ఖైరతాబాద్ గణపతిని దర్శించుకున్నారు. బుధవారం తోపులాట జరిగి పలువురు స్పృహ కోల్పోయిన విషయం తెలిసిందే. భక్తుల రద్దీ దృష్ట్యా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు- చేశారు.

ఉత్తేజిత దినపత్రిక


# వినాయక నిమజ్జనం సందర్భం

**వినాయక నిమజ్జనం సందర్బంగా ఎమ్మిగనూరు పట్టణంలో 31 ఆగస్టు, 2025 తేదిన రాత్రి నిర్దేశించిన మార్గంలో కాకుండ, ఊరేగింపును వేరే మార్గంలో మళ్ళించిన, ఆటో డ్రైవర్ అశోక్, DJ ఆపరేటర్ రంగస్వామిని పట్టణ సర్కిల్ ఇన్స్ పెక్టర్ శ్రీనివాసులు**



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**

. ఎమ్మిగనూరు సెప్టెంబర్ 4 గురువారం చట్టప్రకారం చర్య తీసుకోకుండా, వారిపై భౌతిక దాడిచేసి, దౌర్జన్యానికి పాల్పడడాన్ని మానవ హక్కుల వేదిక ( HRF), మాల మహానాడు ( %MMN%) సంస్థలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ ఘటన విషయమై బాధితులు అందుబాటులో లేనందున, విశ్వ హిందూ పరిషత్ (%ఎవూ%) స్థానిక బాద్యులు ఉపేంద్రరెడ్డిని, శ్రీనివాసులును విచారించడం జరిగింది. సి ఐ దౌర్జన్యం జరిపిన వైరల్ అయిన వీడియోను పరిశీలించడం జరిగింది. పోలీసు అధికారులైన సి ఐ, డిఎస్పీ లను కలవాలనుకున్నా, వారు కర్నూలు వినాయక నిమజ్జనం కార్యక్రమానికి వెళ్లడంవల్ల కలవడానికి వీలు కాలేదు. నిజనిర్ధారణబృందంలో, HRFతరపున U. G.శ్రీనివాసులు, %ఖ%.ఉరుకుందప్ప, U. M. దేవేంద్ర బాబు, మాల మహానాడు తరపున మాలనర్సన్న, న్యాయవాది ఎద్దులచెన్నయ్యలు పాల్గొనడం జరిగింది.ఎమ్మిగనూరు పట్టణంలో వినాయక చవితి సందర్బంగా అన్ని వినాయక విగ్రహాలు, చవితి తరువాత మూడవ రోజున నిమజ్జనం, నాలుగు దేవాలయాలలోని విగ్రహాలను ఐదవ రోజున నిమజ్జనం కొరకు ఊరేగింపు జరపడం ఆనవాయితీగా ఉంది. అయితే ఈసారి అన్ని వినాయక విగ్రహాలు మూడవ రోజునే నిమజ్జనం చేయగా, సోగనూరు రోడ్డులోని అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలోని విగ్రహం 31 ఆగస్టు, 2025 తేదిన, ఐదవ రోజున నిర్దేశించిన మార్గంలో కాకుండ, ఎదురు బసవన్న గుడినుండి శ్రీరామస్వామి దేవాలయం వైపునకు మళ్ళించడం మీద మౌఖిక ఫిర్యాదు అందుకున్న సి ఐ శ్రీనివాసులు ఘటనాస్థలానికి సిబ్బందితో వెళ్లి, దారి మళ్ళించి, ఊరేగింపును జరిపిన వారిపై చట్ట ప్రకారం అవసరమైన బలప్రయోగం ఉపయోగించి, వారిని నియత్రించడం చేయాలి. ఆయన ఆవిదంగాకాకుండ, సంయమనం కోల్పోయి, ఆటో డ్రైవర్ అశోక్ ను, డి జే ఆపరేటర్ రంగస్వామిలను విచక్షణరహితంగా బూటు కాలితో తన్నడంతోపాటు, వారిపై బజార్లో దౌర్జన్యం జరపడం దారుణం. ఈ మొత్తం ఘటనపై తీసిన వీడియో వైరల్ కావడం వల్ల ఆయనగారి వీరంగం ప్రజలదృష్టికి వచ్చింది.నిర్దేశించిన మార్గంలో కాకుండ విగ్రహాన్ని మళ్ళించడంవల్ల భిన్న వర్గాల ప్రజలలో వైషమ్యాల రాకుండా చూడవలసిందే. అయితే సి ఐ శ్రీనివాసులు అశోక్, రంగస్వామిలపై చట్టప్రకారం అవసరమైన బలప్రయోగం చేయడంలో తప్పులేదు. అయితే ఆయన పూర్తిగా విచక్షణ కోల్పోయి, సినిమాల్లో హీరోల మాదిరిగా హీరోజం ప్రదర్శించడం, భౌతిక దాడికిదిగి, బూటుకాలితో తంతూ, దౌర్జన్యానికి పాల్పడడం తీవ్రమైన చట్టవిరుద్ధమైన చర్యగా మేం భావిస్తున్నాం. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, అందుకు బాద్యులైన సి ఐ శ్రీనివాసులును వెంటనే విధుల నుంచి తొలగించి, ఆయనపై చట్టప్రకారం చర్య తీసుకొంటూనే, బాధితులకు రక్షణ కల్పించి, మళ్ళీ ఇటువంటివి జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

( U. G శ్రీనివాసులు )
AP HRF రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆదోని. ( U. M. దేవేంద్ర బాబు ) HRF రాష్ట్ర కార్యదర్శి ఎమ్మిగనూరు. ( K. ఉరుకుందప్ప )HRF జిల్లా అధ్యక్షులు, కర్నూలు జిల్లా, కోసిగి. ( M. నర్సన్న ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాల మహానాడు,ఎమ్మిగనూరు ( ఎద్దుల. చెన్నయ్య )న్యాయవాది, ఎమ్మిగనూరు.

# సముచిత స్థానం కల్పించిన కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటా

**నూతన ఎడ్యుకే షన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాష్ట్రక్చ ర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ : జి.నాగముని**



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 4 :**

ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం 11 కార్పొరే షన్లకు డైరెక్టర్లను నియామకంలో భాగంగా ఉమ్మడి కర్నూల్ జిల్లాకు సముచిత స్థానం కల్పించి కీలకమైన కార్పొరే షన్లలో ఛాన్స్ ఇవ్వడంతో జిల్లాకు రాజకీయంగా సముచిత స్థానం దక్కినట్లయింది. ఎడ్యుకే షన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చ ర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్గా పాణ్యం నియోజకవర్గానికి చెందిన జి.నాగముని ఎంపిక చేసినందున రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మండ్రా శివానందరెడ్డి మరియు పాణ్యం ఎమ్మెల్యే, నందికొట్కూర్ టిడిపి ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డి సహాయ సహకారాలతో నాకు జిల్లాలో సాముచిత స్థానం దక్కిందని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించడంలో చంద్రబాబు నాయుడుకు సాటి ఎవరూ లేరు. ముఖ్యముగా టిడిపి అభివృద్ధి కొరకు సీఎం చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లు సూచనలతో ఎంపీ, ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కొరకు ఉమ్మడి కర్నూలు జిల్లాలో అన్ని



నియోజకవర్గాలలో అభ్యర్థుల గెలుపు కొరకు కృషి ఫలితంగా నన్ను గుర్తించి నాకు గౌరవమైన హెూదాను కల్పించడం జరిగిందన్నారు.గతంలో పాణ్యం లీగల్ సెక్రెటరీగా ఉంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున పని చేయడం జరిగినదని అన్నారు వైసిపి ప్రభుత్వ మనుగడను ఎండ కట్టేందుకు ఉమ్మడి కర్నూలు జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలు అనుసరించి నా వంతు కృషి చేయడం జరిగిందన్నారు. కాబట్టి కూటమి ప్రభుత్వాన్ని మరింత బలోపితం చేయడానికి నా వంతు కృషి చేస్తాను అని అన్నారు.సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళేందుకు అహర్నిశలు కృషి చేస్తానని మీడియాతో పేర్కొన్నారు.

# శ్రీశైలం ముంపు నిరుద్యోగుల కు త్వరలో న్యాయం చేస్తాం....

**మంత్రి నిమ్మల రామానాయుడు ని కలిసిన జీవో 98 నిరుద్యోగులు.**

**ముంపు నిరుద్యోగులకు లస్కర్లుగా అవకాశం కల్పించాలని ఇరిగేషన్ అధికారులు కోరిన ఎమ్మెల్యే గిత్త.**





**ఉత్తేజిత ప్రతినిధి....నందికొట్కూర్,**

సెప్టెంబర్: 4 : నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని శ్రీశైలం ముంపు నిరుద్యోగులకు జీవో 98 ప్రకారం త్వరలోనే న్యాయం చేస్తామని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు నిరుద్యోగులకు గురువారం హామీ ఇచ్చారు. రాష్ట్ర రాజధాని అమరావతిలోని ఆయన స్వగృహంలో నీటి ముగ్గు నిరుద్యోగ సంఘం నాయకులు మంత్రి కలిసి తమ సమస్యను పరిష్కరించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇదే అంశంపై నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్త జై సూర్య గురువారం సచివాలయంలోని రాష్ట్ర నీటిపారుదల శాఖ (ఈయన్ సి ) అధికారులను నిరుద్యోగులతో కలిసి జీవో 98 నిరుద్యోగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఔట్సోర్సింగ్ లస్కర్లుగా అవకాశం కల్పించాలని ఆయన అధికారులను కోరారు. నంద్యాల జిల్లా కలెక్టర్ ఉమ్మడి జిల్లాల ఇరిగేషన్ సి ఈ ఎస్సీలు ఇప్పటికే లస్కర్లుగా పనిచేసి పదవీ విరమణ చేసిన వారి స్థానాలు లో 205 లస్కర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులకు నివేదికలు పంపడం జరిగిందని ఆయన తెలిపారు. వారి స్థానంలోనే 674లో ఉన్నటువంటి నిరుద్యోగుల ను లస్కర్లు గాని నియమించి వారికి ఉపాధి కల్పించాలని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన అధికారులు జిల్లా ఉన్నత అధికారులు పంపిన నివేదికల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి త్వరలోనే నివేదికలు పంపి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే గిత్త జయసూర్య కు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ఇదే అంశాన్ని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు కూడా రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారుల తో కూడా చర్చించి నిరుద్యోగులకు త్వరలోనే న్యాయం చేస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యేకు అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే వెంట పగిడి డ్యాముల మండల టిడిపి కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి జీవో 98 నిరుద్యోగ సంఘం నాయకులు నారాయణరెడ్డి, ఎన్ శ్రీనివాసులు,నారాయణ, వెంకట్రామిరెడ్డి ,పెసరాయి మ ణ్, తదితరులు పాల్గొన్నారు.

# మాల మాహనాడు ఆధ్వర్యంలో శివ కుమార్ జన్మదిన వేడుక

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 4 :**



నందికొట్కూరు పట్టణంలో మాల మహానాడు కార్యాలయంలో మాల మహానాడు అధ్యక్షుడు పద్ధతి శివ ప్రసాద్ ఆధ్వర్యంలో మాల మహా నాడు నాయకుడు శివకుమార్ జన్మదిన వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పబ్బతి శివ ప్రసాదు మాట్లాడుతూ మాల మహానాడు నాయకుడు శివ కుమార్ కు భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. అదేవిధంగా మాలల సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని అవి సూచన సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఊసనాలం, అయ్యన్న, పాలమర్రి నాగరాజు ,డాలు శేషు , చెరుకుచెర్ల గాబ్రియల్,డక్క జంబులయ్య (స్వామి ), తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేయాలి: ఐప్వా

**మిషన్లు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు:ఐప్వా**

**హెచ్చరిక బీసీ కార్పొరేషన్ హామీ నిలబెట్టాలి: ఐప్వా నాయకురాలు బిబి,లక్ష్మీదేవి**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 4 :**



బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు జీవనోపాధి కోసం ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం (ఐప్వా) డిమాండ్ చేశారు.ఐప్వా నాయకురాలు బీబీ, లక్ష్మిదేవి మాట్లాడుతూ...నందికొట్కూరు జీవనోపాధుల కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి, 70 రోజుల పాటు ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి ఆగస్టు 15న మిషన్లు పంపిణీ చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని జిల్లా మహిళా సంఘ నాయకురాలు బిబి,లక్ష్మీదేవి అయితే ఇప్పటివరకు లబ్ధిదారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడంతో మహిళలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పట్టణంలోని 29 వార్డుల మహిళలు ఆటోలు, బస్సుల ప్రయాణ ఛార్జీలు చెల్లించి మూడు కిలోమీటర్ల దూరంలో ట్రైనింగ్ పూర్తి చేసినప్పటికీ, ఇప్పటికీ కుట్టు మిషన్లు అందకపోవడం నిరాశ కలిగిస్తోందన్నారు.కొంతమంది ట్రైనింగ్ ఇచ్చిన వ్యక్తులు, "మున్సిపల్ కమిషనర్ దగ్గరికి వెళితే మీకు కుట్టు మిషన్ రాకుండా చేస్తాం" అంటూ మహిళలను బెదిరించారని బిబి లక్ష్మీదేవి ఆరోపించారు.ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకుని సంబంధిత బీసీ కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి, లబ్ధిదారులందరికీ వెంటనే కుట్టు మిషన్లు పంపిణీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు వెంకటలచ్చుమ్మ, సుశీలమ్మ, రాణమ్మ, మద్దమ్మ, పార్వతమ్మ, మల్లమ్మ, మహిళా నాయకురాలు వి. చెంచమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి బస్సులు అదనంగా ఏర్పాటు చేయాలి

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 4:**

నందికొట్కూరు మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్కూరు కు అదనంగా విద్యార్థి బస్సులను ఏర్పాటు చేసి
విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను కేటాయించాలి విద్యార్థులతో కలిసి నందికొట్కూరు డిపో వద్ద ధర్నా న నందికొట్కూర్ నియోజకవర్గ ఎన్ ఎస్ యు అధ్యక్షుడు సాయికుమార్ యాదవ్ ధర్నా నిర్వహించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబొల్లవరం, బ్రాహ్మణకొట్టుకూరు, గ్రామాల నుండి విద్యార్థులు చదువుల నిమిత్తం కర్నూలు నగరానికి అధిక సంఖ్యలో వెళ్తారని అయితే నందికొట్కూరు, ఆత్మకూరు డిపోకు సంబంధించిన ఆర్టీసీ బస్సులు ఆపకపోవడంతో విద్యార్థులు కళాశాల సమయానికి చేరలేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నందికొట్కూరు నుండి వచ్చే ఆర్టీసీ బస్సుల్లో నిల్చొని వెళ్లడానికి కూడా ఖాళీ లేకుండా ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఆత్మకూరు డిపో నుంచి వచ్చే బస్సులో ఖాళీగా ఉన్నా.. ఆపడం లేదని, గతంలో ఆర్టీసీ డిపో మేనేజర్ మరియు బ్రాహ్మణకోట్కూర్ ఎస్ ఐ కి సమస్యను



వివరించిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.అనంతరం వారు కంట్రోల్ ఆఫీసర్కు డిమాండ్లతో వినతిపత్రం అందజేశారు.లేని పక్షం లో అన్ని విద్యార్థి సంఘాల తో దసల వారీగా ఉద్యమలు చేసి డిపో ని ముట్టడి చేస్తాం అని హెచ్చరించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమం ఎన్ ఎస్ యు ఐ నాయకులు షఫీర్,సాయి కుమార్, మహబూబ్, రేవంత్, రాకేష్, బాలు, శివ,మున్నా తుదిపరులు పాల్గొనారు.

# ట్రేడ్ టారిఫ్స్ తీరు దారుణం

**కాలం చెల్లిన వలసవాద విధానాలని విమర్శలు**

**అమెరికా సుంకాలపై పుతిన్ అసహనం**

బీజింగ్: భారత్, చైనాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అండగా నిలిచారు. అమెరికా విధిస్తున్న సుంకాలను పరోక్షంగా వ్యతిరేకించారు. ఇరు దేశాలపై అమెరికా అవలంబిస్తున్న ట్రేడ్ టారిఫ్స్ ను పుతిన్ తీవ్రంగా ఖండించారు. ఇటువంటి చర్యలు కాలం చెల్లిన వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆయన అన్నారు. చైనాలో తన నాలుగు రోజుల పర్యటన తర్వాత పుతిన్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు 1.5 బిలియన్ల జనాభా కలిగిన భారతదేశం, శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన చైనా వంటి దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు సరికాదని పుతిన్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి చర్యలు.. దీర్ఘకాలంగా ఉన్న ఆయా దేశాల సార్వభౌమాధికారంపై దాడులుగా భావించే అవకాశం కల్పిస్తున్నాయని తెలిపారు. వలస రాజ్యాల యుగం ముగిసిందన్న పుతిన్.. భాగస్వాములతో జాగ్రత్తగా మాట్లాడాలని ట్రంప్కు హితవు పలికారు. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు ఉన్నప్పటికీ, చివరికి అన్ని విషయాలూ కొలిక్కివస్తాయని పుతిన్ అన్నారు. మళ్లీ ఆయా దేశాల మధ్య సాధారణ పరిస్థితులు చూస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని కేవలం ఒక సాకుగా మాత్రమే చూపి ట్రంప్ ప్రవర్తిస్తున్నారని పుతిన్ చెప్పారు. దీనికి ఉదాహరణగా ఉక్రెయిన్ యుద్ధానికి ప్రత్యక్ష సంబంధం లేని బ్రెజిల్ దేశంపై అమెరికా అదనపు సుంకాలను విధించడాన్నీ ఆయన ఎత్తి చూపారు. ఈసందర్భంగా మోదీతో కారులో జరిగిన సీక్రెట్ సంభాషణ గురించి ఓ విలేకరి ఆయన్ను ప్రశ్నించారు. దీనికి పుతిన్ బదులిస్తూ.. 'అదేం పెద్ద రహస్యం కాదు. అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్తో జరిగిన చర్చల గురించి మోదీకి వివరించానని పేర్కొన్నారు. కాగా.. ఉక్రెయిన్తో యుద్ధం ముగించే అంశంపై ట్రంప్, పుతిన్లు ఇటీవల అలాస్కాలో సమావేశమయిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఈ ఇద్దరు నేతలు కారులో ప్రయాణించారు. ఆ కారులో అమెరికా అధినేతతో జరిగిన సంభాషణ వివరాలు కూడా ఇప్పుడు పుతిన్ పంచుకున్నారు. ట్రంప్తో తన సంభాషణ బ్రోకెన్ ఇంగ్లీష్లోనే జరిగిందని తెలిపారు.

# జిఎస్టీతో దోపిడీకి సమాధానమేదీ !

జిఎస్టీ పేరుతో ఒకేదేశం..ఒకే పన్ను అంటూ ఇంతకాలం ప్రజలను పీల్చి పిప్పి చేసేశారు. లబోదిబో మంటున్నా వినకుండా గత దశాబ్దకాలంలో లక్షల కోట్లు లాగేశారు. ఇప్పుడు జిఎస్టీ సంస్కరణలు అంటూ కొంతమేర తగ్గించి చంకలు గుద్దుకుంటున్నారు. జిఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడే హేతుబద్ధత గురించి అన్ని వర్గాల ప్రజలు నాయకులు అనేక వినతులు చేసినా పెడచెవిన పెట్టారు. అధికారం ఉందికదాని ఇష్టానుసారం పన్నులు పెంచారు. ముక్కుపిండి వసూలు చేశారు. ఆర్థికవృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమని భావించాలి. దేశం ఆర్థిక శక్తిగా ఎదగడానికి పన్నుల విధానం తోడ్పడాలే కానీ, గుదిబండ కాకూడదు. నిజానికి పన్నులు హేతుబద్ధంగా ఉండాలి. భారతదేశం లో పేద మధ్య తరగతి ప్రజలే ఎక్కువ. వారి జీవితాలు అంతంత మాత్రమే. వీటిని గుర్తించకుండా 18,28శాతం వరకు జీఎస్టీ పేరుతో వసూళ్లు చేశారు. ఇప్పుడేమో సంస్కరణలు అంటూ ప్రధాని మోడీ మాట్లాడుతున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడాను. మా ప్రతిపాదనలకు జీఎస్టీ కౌన్సిల్ అంగీకారం తెలిపింది. ఈ విషయం ప్రజలతో పంచుకోవడం సంతోషంగా ఉంది. జీఎస్టీ సంస్కరణలు పౌరుల జీవితాలను మెరుగుపరుస్తుందని అనడం వంచించడం తప్ప మరోటి కాదు. ఈ సంస్కరణలు ప్రవేశంలోనే ఎందుకు ఆలోచించలేదన్నది ముఖ్యం. ఇన్నాళ్లూ ప్రజలు నష్టపోయిన దానికి బాధ్యత ఎవరిది. కరోనా సమయంలో ప్రజలు హాహాకారాలు చేసినా జిఎస్టీ తగ్గించాలని గుర్తుకు రాలేదు. ఓట్ల కోసం పథకాలు ప్రకటించడం, పన్నులు వసూలుచేసి పందేరం చేయడం పాలన కాదు. ప్రజలు స్వేచ్ఛగా పన్నులు కట్టగలిగేలా పన్ను విధానం ఉండాలి. ఇన్కమ్ ట్యాక్స్ కూడా అలాగే ఉండాలి. నల్లడబ్బు రూపంలో డబ్బులు తరలకుండా సరళీకృతపన్ను విధానాలు ఉండాలి. కానీ మోడీ ఇవేవీ ఆలోచన చేయడం లేదు. సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. ఆమోదించిన మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు కలుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. అంటే ఇంతకాలం వీరంతా నరకం అనుభవించి నట్లుగానే గుర్తించాలి. దేశంలో దసరా, దీపావళికి ముందే పండుగ వస్తోంది. పండుగ సరుకులన్నీ అగ్గువకే అందివస్తాయని అంటున్నారు. నిజానికి మనదేశంలో 5శాతం గరిష్ట పన్నులు విధానం సరిపోతుంది. ప్రతి ఒక్కరూ పన్నులు కట్టేలాగా, అవి దేశ అభివృద్ధికి వినియోగించేలా ఉండాలి. ప్రస్తుత సరళీకరణతో పాలు, పనీర్, బిస్కెట్లు–, సబ్బులు, షాంపూల నుంచి ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, చిన్న కార్లు, బైకుల దాకా ధరలు దిగొస్తాయని అంటున్నారు. ఆరోగ్య, జీవిత బీమా మరింత చేరువ అవుతోంది. ఇంతకాలం జీవితబీమాపైనా జిఎసట్ఈ విధించారు. జీవితాబీమాపైనా పన్ను విధించడం ఎత్తేస్తే మంచిది.

ఉత్తేజిత దినపత్రిక

# నగరంలో పారదర్శకంగా నక్ష (రిసర్వే) కార్యక్రమం నిర్వహించాలి.





తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 04.

రాష్ట్రప్రభుత్వం చేపట్టిన నక్ష (రీసర్వే) కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులకు సూచించారు. కచ్చపి ఆడిటోరియంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం నక్ష ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని వార్డు ప్లానింగ్, అమెనిటీ సెక్రటరీలు, వి.ఆర్.ఓ లతో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ సర్వే కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10 ప్రాంతాలను పైలెట్ ప్రాజెక్టులు గా ఎంపిక చేసిందని అన్నారు. అందులో తిరుపతి నగరం ను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో చిన్న చిన్న స్థలాలు ఉండడం వలన జాగ్రత్తగా సర్వే చేయాలని అన్నారు. నగరంలోని అన్ని ప్రాపర్టీస్ క్షుణ్ణంగా సర్వే చేసేలా 50 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వీరందరూ మీకిచ్చిన టార్గెట్ ను పూర్తి రికార్డు చేయాలని అన్నారు. ఈ సర్వే 60 రోజుల్లో పారదర్శకంగా పూర్తి చేయాలని అన్నారు. సర్వేకు వెళ్ళినప్పుడు స్థానిక నాయకులను కలుపుకుని వెళ్లాలని అన్నారు. ఈ ఓరియెంటేషన్ (శిక్షణ) కార్యక్రమాన్ని సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముందుగా ప్రభుత్వ భూములను గుర్తించాలని అన్నారు. ఎవరు ఎటువంటి పొరపాట్లకు పాల్పడినా ఆన్లైన్ భూరికార్డుల తయారీలో ఇబ్బందులు వస్తాయని, జాగ్రత్తగా సర్వే చేయాలని అన్నారు. సర్వే పూర్తి అయిన తరువాత నగరంలోని ప్రభుత్వ, ప్రవేట్ ఆస్తులు అన్ని డిజిటల్ రికార్డింగ్ అవుతాయని, భవిష్యత్తులో ఎటువంటి న్యాయపరమైన చిక్కులు ఉండవని అన్నారు. నక్ష సర్వే కి వచ్చిన బృందానికి నగరంలోని అన్ని భవనల యజమానులు, స్థల యజమానులు భూ రికార్డు పత్రాలను చూపించి ఆన్లైన్ రికార్డుల్లో మీ స్థలాలను భద్ర పరచుకోవాలని అన్నారు. ఏపీ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ , రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ పారదర్శకమైన భూ రికార్డులు ఏర్పాటు చేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అన్ని భూ రికార్డులు పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టారని అన్నారు. దేశ వ్యాపితంగా 152 నగరాలు ఆంధ్రాలో 10 నగరాలను పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేశారని అన్నారు.

అందులో తిరుపతి ఎంపిక కావడం అదృష్టమని అన్నారు. అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అన్నారు. రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ అధ్యక్షులు సదాశివం, ఎస్సీ కార్పొరేషన్ మెంబర్ కుమారమ్మ, రజక కార్పొరేషన్ మెంబర్ చంద్ర, కార్పొరేటర్లు కుమారి, అనిత, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డీసీపీ ఖాన్, తహసీల్దార్ సురేష్ బాబు, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, ఏసిపి లు మూర్తి, మధు, నగరపాలక సంస్థ సిబ్బంది, విఆర్ఓ లు, ప్లానింగ్ సెక్రటరీ లు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా గురించి రైతులు ఆందోళన చెంద వద్దు. గ్రామాల్లో రైతు సేవ కేంద్రాలకు రెండు రోజుల్లో రాబోతున్నది

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి







ఎమ్మిగనూరు సెప్టెంబర్ 4 గురువారం నియోజకవర్గంలో డివిజన్ రైతులెవ్వరూ యూరియా గురించి ఆందోళన చెందవద్దని, ఇప్పుడు వరి సాగు చేస్తున్న రైతులకు యూరియా అందుబాటులో వస్తుంది.

ఎమ్మిగనూరు డివిజన్ లోని వరి సాగు చేసిన రైతు సేవా కేంద్రాల గ్రామాలకు రెండు రోజుల్లో వస్తుందని, వాటి వివరాలు ఇలా.1) ఎమ్మిగనూరు మండలంలోని దైవందిన్నె, ఏనుగుబాల, బనవాసి, సోగనూరు, గుడికల్ గ్రామాలకు 13 మెట్రిక్ టన్నుల చొప్పున యూరియా,2) నందవరం మండలానికి పెద్దకొత్తిలికి, హాలహర్వి 1,కనకవీడు గ్రామాలకు 13 మెట్రిక్ టన్నుల చొప్పున యూరియా,3) గోనెగండ్ల మండలంలో ఎర్రబాడు ( ఒంటెడుదిన్నె), ఖైరవాడి, పుట్టపాశం, గాజులదిన్నె గ్రామాలకు 13 మెట్రిక్ టన్నుల చొప్పున యూరియా 4)మంత్రాలయం మండలంలోకాచాపురం, మంత్రాలయం, చెట్నీహళ్లి గ్రామాలకు 13 మెట్రిక్ టన్నుల చొప్పున యూరియా వస్తుందని, రైతులవ్వరు ఆందోళన చెందవద్దని తెలపడమైనది.. మహమ్మద్ ఖాద్రి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎమ్మిగనూరు మదిరేపల్లి శివ శంకర్ మండల వ్యవసాయ అధికారి, ఎమ్మిగనూరు.

## శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ

తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 04.



తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయంలో గురువారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ నిర్వహించారు. ఉదయం కల్యాణ మండపం నందు స్నపన తిరుమంజనం, శాత్తుమొర, ఆస్థానం చేపట్టారు. అనంతరం జాప్యం, మూలవర్లకు, ఉత్సవర్లకు ఉపసన్నిధి నుందు పవిత్ర సమర్పణ, విమాన ప్రాకారం, ధ్వజస్తంభం మరియు మాడ వీధులలో శ్రీ మఠం ఆంజనేయ స్వామి వారి ఆలయం వరకు తిరువీధి ఉత్సవం చేపట్టారు.సాయంత్రం ఉత్సవ మూర్తులకు తిరువీధి ఉత్సవం చేపట్టనుండగా, రాత్రి యాగశాలలో పలు వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ పెద్ద జీయర్, శ్రీ శ్రీ చిన్న జీయర్లు, టిటిడి డిప్యూడి ఈవో శ్రీ వి.ఆర్. శాంతి, ఏఈవో శ్రీ ఏబీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ లు, ఆలయ ఇస్పెక్టర్లు , అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# నేడు ఉపాధ్యాయ దినోత్సవం...!

సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 4

మనిషి పుట్టినప్పటి నుంచి మరణించేదాకా ప్రతి ఆడుగులోనూ, ప్రతిక్షణం లోను అతను ఏదో కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటాడు. అతని నేర్చుకున్న ప్రతి అంశం వెనుక గుప్తంగా ఒక గురువు దాక్కునే ఉంటాడు, కానీ ఆ గురువును మనమందరం ప్రత్యక్షంగా చూడగలిగేది తరగతి గదిలో విద్యనభ్యసించినప్పుడే..! ప్రతి విద్యార్థి గురువును దైవంగా భావిస్తూ తన భవిష్యత్తుకు ఆయన అనుభవాన్ని వారధిగా చేసుకుని ముందుకు సాగుతాడు. జీవితంలో ఎవరికీ కేటాయించనంత సమయాన్ని గురువు వద్ద గడుపుతాడు. అలా తమ జీవితాలకు ఒక రూపం కల్పించి, తీర్చిదిద్దే గురువులనే ప్రత్యక్ష దైవాలను విద్యార్థులు ప్రేమగా పూజించేందుకు, స్మరించుకునేందుకుగాను సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవంగా, గురుపూజోత్సవంగా జరుపుకుంటాం. మాతృదేవో భవ - పితృ దేవోభవ, ఆచార్య దేవోభవ అన్నారు పెద్దలు. తల్లి తండ్రి తర్వాత స్థానం గురువుదే అని స్పష్టం చేశారు. గురువు అనే పదానికి ప్రత్యేకమైన అర్థముంది. గు అంటే గ్యుహమైనది. రు అంటే దానిని రుచ్యము చేసేది, వు అంటే రహస్యమైన దానిని తెలియపరిచేది. ప్రేమ, ఆప్యాయతలకు చిహ్నంగా నిలిచే గురువు విద్యార్థి కళలను నిజం చేసే ప్రత్యక్ష దైవం.

**సర్వేపల్లి రాధాకృష్ణ జననం:**



ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్5 భారతదేశ మంత్ర జరుపుకుంటాం. ఈరోజుగౌరవనీయమైన విద్యావేత్త, భారత దేశ మొదటి ఉపరాష్ట్రపతి మరియు భారతదేశానికి రెండవ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి. అతను పండితుడు ఉపాధ్యాయుడు మరియు ప్రఖ్యాత తత్వవేత్త కూడా. అతని వ్యక్తిత్వం అతని విద్యార్థుల నుండి గొప్ప గౌరవాన్ని రేకెత్తించేది. తన జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవాలని ఉవ్విళ్లూరుతున్న విద్యార్థుల బృందానికి ఆయనే సూచించారు. కాబట్టి 1962 నుండి భారతదేశంలోని అన్ని పాఠశాలలు మరియు ఉన్నత విద్యాసంస్థలు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కు నివాళులర్పించడం ద్వారా మరియు విద్యార్థులు నేర్చుకోవడంలో సహాయపడే దేశంలోనీ ఉపాధ్యాయులం దరికీ నివాళులర్పించడం ద్వారా ఈ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పాటిస్తున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5, 1888న, తమిళనాడులోని తిరుత్తనిలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. ఇతను అత్యుత్తమ విద్యార్థి, మద్రాస్లోని క్రిస్టియన్ కళాశాలలో తత్వశాస్త్రాన్ని అభ్యసించాడు. డాక్టర్స్ రాధాకృష్ణన్ వివిధ కళాశాలలో మైసూర్ విశ్వవిద్యాలయం నుండి కలకత్తా విశ్వవిద్యాలయం వరకు బోధించారు. ఆంధ్ర యూనివర్సిటీ ఢిల్లీ యూనివర్సిటీ అలాగే బనారస్ హిందీ యూనివర్సిటీ వైస్ నియమితులయ్యారు. ఈయనకు 1954 లో దేశంలోనే అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించింది. ముఖ్యంగా ఉపాధ్యాయ దినోత్సవం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని కూడా సూచిస్తుంది. రాధాకృష్ణ 1962 నుండి 1967 వరకు భారత రాష్ట్రపతిగా పనిచేసినప్పుడు, విద్యార్థులు మరియు స్నేహితులు సెప్టెంబర్ 5ను అతని పుట్టినరోజును జరుపుకోవడానికి అనుమతించమని అడిగారు. అతను ఆడంబరమైన వేడుకకు అంగీకరించినప్పటికీ, ఆరోజు ఉంటే తాను సంతోషంగా ఉంటానని రాధాకృష్ణన్ చెప్పారు. కాబట్టి 1962 నుండి, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5 న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటాం.

## నందవరం మండలం పులచింత గ్రామం

**బండేగురు మఠం పీఠాధిపతుల స్వాముల వారికి దేశాయ్ నెట్వర్క్ అదినేత బిజెపి నాయకులు నివాళులు అర్పించారు.**

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 4 గురువారం పూజ్యులు శ్రీ శ్రీ శ్రీ బండే మఠం పీఠాధిపతులు వారైన శ్రీశ్రీశ్రీ జయశంకర స్వామి వారి పార్థివ దేహానికి గురురాజ్ దేశాయ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దేశాయ్ ఇలాంటి మహోన్నతమైన పీఠాధిపతులు ఇక మనకి లేరు అనే వాస్తవాలను ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు అని విచారం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రంలో మాజీ సర్పంచు రామన్న గౌడు , బిజెపి నాయకులు కె శివ, బిజెపి మైనారిటి నాయకుడు బైలుప్పల సుభాన్ , అబ్దుల్, దండు వీరేశ, తలమారి నాగరాజు, చాకలి హనుమన్న, చాకలి వీరేశ, చాకలి ఉరుకుందు, మినల్లా, గని, కాసిం మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతిభకు పట్టం ...!

## ఉత్తమ ఉపాధ్యాయునిగా గోపాలాచార్యులు

సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్




సెప్టెంబర్ 04 కర్నూలు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన... ముతుకూరు గోపాలచార్యులు.. సాదాసీదాగా,నిరాడంబరంగా,ప్రచార ఆర్భాటాలకు దూరంగా,తెలుగు భాషా సాహిత్య సేవలో,విద్యార్థుల అభివృద్ధి తన జీవిత ధ్యేయంగా తెలుగు పాఠశాల సహాయకునిగా,కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలంలోని బురాన్ దొడ్డి ఉన్నత పాఠశాల సహాయకులుగా పనిచేస్తున్నారు.వీరి స్వగ్రామం శ్రీ లక్ష్మీ మాధవ నిలయమైనగోరంట్ల గ్రామం. వీరి తండ్రి కీర్తిశేషులు బాల కవి ఎం.వి.రమణాచార్యులు ప్రసిద్ధ కవి, తెలుగు ఉపన్యాసకులుగా పనిచేస్తూ మాధవార్చకునిగా పేరు గడించారు.వీరి మాతృమూర్తి. శ్రీమతి చింతామణి టీచరుగా పదవీ విరమణ చెందారు. వీరి శ్రీమతి చంద్ర వాణి టిసిఎస్ సంస్థలోబిఉన్నత ఉద్యోగిగా పనిచేస్తున్నారు. వీరి పెద్దన్నయ్య డాక్టర్ ఎం.మధుసూదనాచార్యులు పాఠశాల సహాయకులు తెలుగు పనిచేస్తూ ఇంటర్లోనే శ్రీ మాధవ గానామృతం రచించి ,ప్రసిద్ధ కవి పండితులుగా భాషా సేవ చేస్తున్నారు.వారి కుటుంబంలోని ఆరుగురు ఉపాధ్యాయులే కావడం విశేషం, ఎంటెక్ పూర్తి చేసి హెచ్ఎంటి లిమిటెడ్ లో ఏజీఎం స్థాయిలో ఉండి, ఉన్నత వేతనం అందుకుంటున్న దాదాపు 30 సంవత్సరాల సర్వీస్ ఉండగానే దానిని వదిలిపెట్టి మళ్ళీ ఎంఏ తెలుగు, టీపీటీ, ఎం.ఎ సంస్కృతము చేసి, ఉపాధ్యాయ వృత్తిపై మక్కువతో ఈ వృత్తి లోకి వచ్చి విద్యార్థుల కోసం అనేక సాహిత్య సంగీత, వర్చువల్ క్లాసులతో పాటు పదవ తరగతి రామాయణం పై ప్రత్యేక దృష్టి సారించి,వర్చువల్ యూట్యూబ్ ఛానల్ లో అందరికీ అర్థమయ్యే విధంగా బోధన చేయడం వీరి దినచర్య, స్వయంగా పిల్లలచేత పాటలు పాటించడం,రచన చేయించడం,అనేక సాహితీ కార్యక్రమాలు పాఠశాలల్లో నిర్వహిస్తూ పిల్లలలో సృజనాత్మక స్రవంతులను నెలకొల్పడం జరిగింది. ఉపాధ్యాయ వృత్తి నీకు తగదు.ఎంత చేసి ఎందుకు అని ఎందరో నచ్చజెప్పినా ఎన్నో అవరోధాలు ఎదురైనా లక్షల జీతాన్ని వదులుకొని ఉపాధ్యాయ వృత్తి లోకి వచ్చి, విద్యార్థులకు కల్పతరువైన ముతుకూరి గోపలాచార్యులకు కర్నూలు జిల్లా లో స్కూల్ అసిస్టెంట్ విభాగంలో ఏకైక ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైనందుకు అభినందనలు

వీరి కలం నుండి ఎన్నో వ్యాసాలు, వీరి తండ్రిగారి ప్రబంధ కావ్యం మాధవ గాదాసుదాలహరి పుస్తక సంకలనం ఎన్నో రచనలు చేశారు. ఎస్.సి.ఆర్.టి తెలుగు పాఠ్యపుస్తక రచయితగా పనిచేశారు. నేడు విద్యార్థి నేస్తం! పేరుతో ఇంగ్లీష్ తెలుగు సంస్కృత భాషలలో ఒక పుస్తకాన్ని నిర్మిస్తున్నారు వీరి కృషి ఫలించి మరిన్ని ఉన్నత జాతీయ బహుమతులు రావాలని ఆకాంక్షిద్దాం..



## సరైన అనుమతులు లేని ఎమ్మిగనూరు లో ఉన్నటువంటి శ్రీరామ మరియు రవీంద్ర విద్యానికేతన్ పాఠశాలను సీజ్ చేయాలి

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి

ఎమ్మిగనూరు సెప్టెంబర్ 4 గురువారం పట్టణంలో ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు లేని శ్రీరామ పాఠశాల మరియు రవీంద్ర విద్యానికేతన్ పాఠశాలను సిజ్ చేయాలని ఈరోజు ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ పాఠశాలాల బయట మరియు కోసిగి రోడ్ లో ధర్నా నిర్వహించి రాస్తరోక చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు ఉదయ్ శేఖర్ ఆఫ్రిది రఘునాథ్ కృష్ణ కాజా సురేష్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులు చే బోధించడం జరుగుతుందని సరైన వసతులు లేకపోయినా విద్యార్థులు తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ దీనికి ఆధానంగా బుక్స్ యూనిఫామ్ మిగతా ఫీజు లతో కలిపి విద్యార్థుల తల్లిదండ్రులను ముక్కు పిండి వసూలు చేయడం జరుగుతుంది,అదేవిధంగా బస్సులకు వ్యాన్లకు సరైన ఫిట్నెస్ లేకుండా పరిమితికి మించి విద్యార్థులను పశువుల్లా ఎక్కించుకొని తరలించడం జరుగుతుంది అని వారు ఆరోపించారు . ఇవే కాక పాఠశాలల్లోనే వారి గృహాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది వారు వంట చేసుకునేటటువంటి వంటగ్యాస్ అనుకోని ప్రమాదం జరిగితే విద్యార్థులకు ప్రాణహాని తలెత్తే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్ల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,కొన్ని తరగతి గదుల్లో ఫ్యాన్ల విద్యార్థులు ఉక్కపోత కీ గురువుతున్నారు. కొన్ని పాఠశాలలకు ఫైర్ పర్మిషన్ లోను గ్రౌండ్ పర్మిషన్ విషయంలోనూ ప్రభుత్వం నుండి ఎలాంటి పర్మిషన్ లేకపోయినా ఎంఈఓ ఆంజనేయులు ప్రైవేట్ పాఠశాలల దగ్గర ముడుపులు తీసుకుని పర్మిషన్లు లేకపోయినా ఉన్నాయాని సృష్టించడం జరిగింది. కావున పై విద్యాధికారులు ఎమ్మిగనూర్ ప్రైవేటు పాఠశాలకు వత్తాసు పలుకుతున్న మండల విద్యాధికారి ఆంజనేయులు ను సస్పెండ్ చేసి శ్రీరామ రవీంద్ర విద్యా నికేతన్ పాఠశాలలను సీజ్ చేయాలని వారి డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు

## కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామివారికి టిటిడి చైర్మెన్ పట్టువస్త్రాల సమర్పణ

తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 04.



కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం టిటిడి తరపున టిటిడి చైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు పట్టువస్త్రాలు సమర్పించారు.కాణిపాకంలో గురువారం శ్రీ వరసిద్ధి వినాయకస్వామివారి తిరుకల్యాణం సందర్భంగా టిటిడి తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రతి ఏడాదీ బ్రహ్మోత్సవాల్లో పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న టిటిడి చైర్మెన్ కు ఆలయ ఈవో శ్రీ పెంచెల కిషోర్ కుమార్, ఏఈవో శ్రీ రవీంద్ర బాబు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయ ప్రదక్షిణం చేసి గర్భాలయంలో స్వామివారికి వస్త్ర సమర్పణ చేశారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, బొక్కసం ఇంఛార్జి శ్రీ గురురాజ స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో బీరువా విరాళం

బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి :



బేతంచెర్ల ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో మండల పరిధిలోని గొర్లగుట్ట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బీరువా విరాళంగా అందచేసినట్లు ప్రధానోపాధ్యాయులు మద్దిలేటిరెడ్డి,గురువారం తెలిపారు.ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు జనార్ధన్,సభ్యులు అనుముల సుధీర్,మట్టా రాజేష్ కుమార్,భీమిశెట్టి రాజేంద్రకుమార్,బచ్చు లక్ష్మీనారాయణ,పోస్టుమాస్టార్ గోపాలయ్య, ఆధ్వర్యంలోఅందచేశారు.వారు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి సంఘము ఆధ్వర్యంలో తమవంతు సహాయ సహకారాలు అందచేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు నాయక్,శివతీర్థ కుమారి,సయ్యద్ పరహత్ జహన్,నాగరాజు,నసీమా,హెచ్ ఎం.కృష్ణయ్య,గుర్రెడ్డి పాల్గొన్నారు.

# డిసెంబర్ 27 నుంచే అమలు..

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి అలర్ట్. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్‌కి చెందిన ఆ స్కీమ్‌లో కొత్తగా చేరేందుకు అవకాశం లేదు. ఇంటర్నేషనల్ ఫండ్ కొత్త సబ్‌స్క్రిప్షన్లు నిలిపివేసినట్లు ఎస్‌బీఐ ప్రకటించింది. అందుకు గల కారణాలను వెల్లడించింది. ఇటీవలి కాలంలో ఈక్విటీల్లో పెట్టుబడులు పెడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రతి నెలా కోట్లాది రూపాయలు మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లో ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఈక్విటీల్లోనూ కొన్ని స్కీమ్స్‌కు మంచి ఆదరణ ఉంటుంది. వాటిల్లో ఇన్వెస్ట్ చేసేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతుంటారు. అలాంటి వాటిల్లో ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్‌కు సంబంధించిన పలు స్కీమ్స్ ఉన్నాయని చెప్పవచ్చు. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్ నుంచి ఇంటర్నేషనల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి అలర్ట్. తమ ఏఎంసీ నుంచి వచ్చిన ఇంటర్నేషనల్ ఫండ్స్‌లోని ఓ ఫండ్ కొత్త సబ్‌స్క్రిప్షన్లు నిలిపివేస్తున్నట్లు ఎస్‌బీఐ ప్రకటించింది.

అంటే ఇకపై ఆ ఫండ్‌లో కొత్తగా ఇన్వెస్ట్ చేసేందుకు ఉండదు. ఇప్పటికే సబ్‌స్క్రైబ్ చేసుకున్న వారికి మాత్రమే ఫండ్ నిర్వహణ ఉంటుంది. అదే ఎస్‌బీఐ ఇంటర్నేషనల్ యాక్సెస్ యూఎస్ ఈక్విటీ ఫండ్




ఆఫ్ ఫండ్ ఈ ఫండ్‌లో కొత్త సబ్‌స్క్రిప్షన్లు ఆగిపోయాయి. అందుకు ప్రధాన కారణం ఉంది. ఇప్పటికే ఈ పథకంలో పరిమితి మేర పెట్టుబడులు వచ్చేశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విధించిన ఓవర్సీస్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిట్ దాటకూడదనే ఉద్దేశం తోనే కొత్త సబ్‌స్క్రిప్షన్లు ఆపేసినట్లు ఎస్‌బీఐ తెలిపింది.

ఈ మేరకు తమ యూనిట్ హోల్డర్లకు నోటీసు ద్వారా ఈ విషయాన్ని తెలియజేసినట్లు ఎస్‌బీఐ ఫండ్ హౌస్ తెలిపింది. డిసెంబర్ 27, 2024 నుంచే కొత్త నిబంధనలు అమలులోకి వస్తాయని తెలిపింది. లంప్‌సమ్ పెట్టుబడుల ద్వారా సబ్‌స్క్రిప్షన్లు (అదనపు కొనుగోళ్లు, స్విచ్ ఇన్స్ సహా), ఐడీసీడబ్ల్యూ బదిలీ కోసం సిప్, ఎస్‌టీపీ ద్వారా కొత్త సబ్‌స్క్రిప్షన్లు నిలిపివేయబడతాయని నోటీసులో పేర్కొంది. డిసెంబర్ 26వ తేదీ కట్ ఆఫ్ టైమ్ తర్వాతనే ఈ ఆంక్షలు అమలులోకి వచ్చేస్తాయని గుర్తు చేసింది. బదిలీ వంటి ప్రస్తుత సిస్టమాటిక్ రిజిస్ట్రేషన్లు తదుపరి నోటీసు వచ్చే వరకు పథకం కింద కొనసాగుతాయని పేర్కొంది. అలాగే స్కీమ్ పరిధిలో జరిగే బదిలీలు కొత్త రూల్స్ వర్తించవని తెలిపింది. అలాగే ఇతర షరతులు, నిబంధనలు ఏమీ మారవని స్పష్టం చేసింది.

# ఐఫోన్‌తో క్యాబ్ బుక్ చేస్తే ఎక్కువ ఛార్జీ పడుతుందా?


పెద్ద పెద్ద నగరాలతో పాటు ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ క్యాబ్ సర్వీసులు అందుబాటులోకి వస్తున్నాయి. యాప్ ద్వారా బుక్ చేయగానే నిమిషాల వ్యవధిలో ఉన్న చోటికి వచ్చి పికప్ చేసుకుంటాయి. అయితే, ఇటీవల సోషల్ మీడియా వేదికగా యాప్స్ ఛార్జీలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా ఆండ్రాయిడ్ డివైజ్‌ల కంటే ఐఫోన్‌లోని యాప్స్ ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నాయని ఫోటోలతో సహా కొందరు పోస్టులు పెడుతున్నారు.

సిటీల్లో ఉండే వారికి క్యాబ్ సర్వీసుల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చాలా కంపెనీలు క్యాబ్ సేవలు అందిస్తున్నాయి. యాప్ ద్వారా బుక్ చేసుకున్న నిమిషాల వ్యవధిలో ఉన్న చోటుకే వచ్చి పికప్ చేసుకుంటాయి. తాము ఎంచుకున్న గమ్య స్థానాలకు చేరుస్తాయి. బుక్ చేసుకునే సమయంలోనే ఎంత ఛార్జీ అవుతుందని చెబుతాయి. బైక్, ఆటో, కార్, మినీ బస్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. దేని ఛార్జీలు దానికే ఉంటాయి. అయితే, కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో ఈ క్యాబ్ ఛార్జీల విషయంపై వినియోగదారులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఒక రైడ్ కోసం ఒకేసారి ఆండ్రాయిడ్ ఫోన్, ఐఫోన్‌లో బుక్ చేస్తే వేరు వేరుగా ఛార్జీలు చూపిస్తున్నట్లు ప్రూఫ్స్‌తో సహా పోస్టులు పెడుతున్నారు. యాపిల్ డివైజ్ యూజర్లకు ఎక్కువ ఛార్జీలు వసూలు చేసేలా తమ ప్రైసింగ్ అల్గారిథమ్ తయారు చేశారంటూ ఆరోపిస్తున్నారు.

ఈ విషయంపై టైమ్స్ ఆఫ్ ఇండియా సైతం ఓసారి ప్రయత్నించి చూసింది. చెన్నైలోని మూడు లొకేషన్ల నుంచి ఒకే దూరంలోని గమ్య స్థానాలకు ఐఫోన్, ఆండ్రాయిడ్ డివైజ్‌ల ద్వారా రైడ్స్ కోసం సర్చ్ చేసింది. ప్రతి కేసులో ఆండ్రాయిడ్ కంటే ఐఓఎస్ డివైజుల్లోనే ఎక్కువ ఛార్జీలు చూపించినట్లు తేలిందని టైమ్స్ ఆఫ్ ఇండియా ఓ కథనం ప్రచురించింది. టీఓఐ ప్రకారం.. చెన్నైలోని మడిపక్కమ్ నుంచి ఫోనిక్స్ మాల్ వెలాచరికి ఆండ్రాయిడ్‌లో రూ.195 చూపించగా ఐఫోన్‌లో రూ.260 చూపించినట్లు తెలిపింది. ఇక అవాడీ నుంచి చెన్నై ఎయిర్‌పోర్ట్‌కి ఆండ్రాయిడ్‌లో రూ.961, ఐఫోన్‌లో రూ.1010 చూపించినట్లు పేర్కొంది. ఇక టీ నగర్ నుంచి ఎగ్మోర్ వరకు ఆండ్రాయిడ్‌లో రూ.180, ఐఫోన్‌లో రూ.344 చూపించిందని తెలిపింది.

అయితే, ఇలా కావాలని ఎక్కువ ఛార్జీలు చూపిస్తున్నట్లు ఎలాంటి ఆధారాలు లేవు. మరో రోజున అవే గమ్య స్థానాలకు రైడ్స్ సర్చ్ చేస్తే వేరు వేరు ఛార్జీలు చూపించింది. పైన చెప్పినట్లు సింగిల్ రైడ్స్, తక్కువ దూరం ఉన్న రైడ్స్‌కి అలా జరుగుతున్నట్లు తెలిసింది. అయితే ఈ విషయంపై స్పందించిన ఉబర్ రైడర్ల ఫోన్ల ఆధారంగా ఛార్జీలు వసూలు చేయాలనే పాలసీ ఏమీ లేదని స్పష్టం చేసింది. అయితే ఛార్జీలు అనేవి రైడ్ బుక్ చేసే సమయం, దూరం, రియల్ టైమ్ డిమాండ్ వంటి అంశాలపై ఆధాపడి ఉంటాయని పేర్కొంది. అయితే, ఈ విషయంపై ఓలా నుంచి ఎలాంటి స్పందన రాలేదని టైమ్స్ ఆఫ్ ఇండియా తెలిపింది.

అయితే, యాప్ ఇన్‌స్టాల్ చేసేటప్పుడు వినియోగదారులు సమ్మతి ఇవ్వాల్సిన హార్డ్‌వేర్ డేటాను రైడ్ హెయిలింగ్ యాప్స్ ఎలా యాక్సెస్ చేస్తాయనే దాని నుంచి ఈ అసమానతలు ఉత్పన్నమవుతాయని నిపుణులు చెబుతున్నారు. సెంట్రల్ సర్వర్ వినియోగదారుల పరికరానికి అనుగుణంగా ఛార్జీల అంచనాలను సులభంగా రూపొందించగలదని రైడ్ హెయిలింగ్ ప్లాట్ ఫామ్ ఫాస్ట్రాక్ ఎండీ సి అంబిగపతి తెలిపారు. డైనమిక్ ప్రైసింగ్ అల్గారిథమ్ అనేది హార్డ్‌వేర్ వివరాల ఆధారంగా కంపెనీలు ఛార్జీలను సర్దుబాటు చేయడం




జరుగుతుందన్నారు. మరోవైపు.. రైడ్ ధరలు ఫోన్ మోడళ్ల మధ్య వ్యత్యాసానికే పరిమితం కాదని, ఇది తరుచూ యాప్స్ ఉపయోగించే వారికి, ఒకే పరికరంలో ఛార్జీలను పదే పదే తనిఖీ చేసే వారికి సైతం వర్తిస్తుందని కేంద్ర ప్రభుత్వ అగ్రిగేటర్ పాలసీ రూపొందించడంలో పాల్గొన్న ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ నిపుణుడు ఒకరు తెలిపారు.

# పన్ను శ్లాబుల్లో మార్పులు..

## స్టాండర్డ్ డిడక్షన్ పెంపు సహా ఏడాదిలో ఎన్నో మార్పులు..



ట్యాక్స్‌పేయర్లు.. ఎప్పటికప్పుడు ఆదాయపు పన్నుకు సంబంధించిన మార్పుల గురించి తెలుసుకుంటూ ఉండాలి. ముఖ్యంగా ట్యాక్స్ రేట్లు, డిడక్షన్స్, ఎగ్జెంప్షన్స్, టీడీఎస్ వంటి వాటిపై అవగాహన ఉంచుకోవాలి. ఐటీఆర్ ఫైలింగ్‌లో ఇవన్నీ కీలకంగా ఉంటాయని చెప్పొచ్చు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వచ్చే సంవత్సరం రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ ఏడాదిలో వచ్చిన మార్పుల్ని కచ్చితంగా తెలుసుకోవాలి. 2024 సంవత్సరం కొద్ది రోజుల్లో ముగుస్తోంది. అయితే ఈ ఏడాదిలో ఎన్నో మార్పులొచ్చాయి. ముఖ్యంగా ఆర్థిక పర నిర్ణయాల్లో ఎక్కువగా మార్పులు గమనించొచ్చు. కొద్ది రోజుల కిందట యూపీఐ మార్పుల గురించి తెలుసుకున్నాం. దీని గురించి ఇక్కడ తెలుసుకోండి. ఇప్పుడు మనం 2024 సంవత్సరంలో వచ్చిన ఆదాయపు పన్ను మార్పుల గురించి చూద్దాం. 2024 బడ్జెట్ సమయంలో వేతన జీవులకు స్వల్ప ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. పాత పన్ను విధానాన్ని అస్సలు టచ్ చేయకుండా.. కొత్త పన్ను వేతనంలో పలు కీలక మార్పులు చేసింది. పన్ను శ్లాబుల్లో మధ్యతరగతికి కాస్త ఊరట కలిగేలా మార్పులు చేసింది. ఇంకా స్టాండర్డ్ డిడక్షన్ కూడా కొత్త పన్ను విధానంలోనే పెంచడం విశేషం. వీటిల్లో చాలా వరకు పన్ను చెల్లింపుదారులు మర్చిపోయే అవకాశం ఉంది. అందుకే 2024లో ఏమేం మారాయో ఒకసారి చూద్దాం. వచ్చే ఏడాది ఐటీ రిటర్న్ ఫైలింగ్ సమయంలో ఇది ఉపయోగపడనుంది.

బడ్జెట్‌లో ప్రతిపాదించిన మార్పుల ప్రకారం.. కొత్త పన్ను విధానంలో పన్ను శ్లాబులు మారాయి. రూ. 3 లక్షల వరకు ఎలాంటి పన్ను లేదు. ఇక గతంలో రూ. 3-6 లక్షలపై 5 శాతం పన్ను ఉండగా.. ఇప్పుడు ఈ ఇన్‌కం బ్రాకెట్‌ను రూ. 3-7 లక్షలకు చేర్చిన సంగతి తెలిసిందే. అంటే ఇక్కడ రూ. 7 లక్షల వరకు ఆదాయంపైనా 5 శాతం పన్నే ఉంటుంది. రూ. 6-9 లక్షల శ్లాబుకు 10 శాతంగా ఉండగా.. దీనిని రూ. 7-10 లక్షలకు సవరించింది. ఇప్పుడు రూ. 10 లక్షల వార్షికాదాయం ఉన్న వారు కూడా 10 శాతం పన్ను పరిధిలోకే రానున్నారు. పాత విధానంలో ఈ మార్పులేం లేవు. రూ. 10-12 లక్షల ఆదాయవర్గానికి 15 శాతం పన్ను ఉంటుంది. 12-15 లక్షల మధ్య ఆదాయం ఉంటే 20 శాతం ట్యాక్స్ చెల్లించాలి. ఆపైన ఉంటే 30 శాతం ట్యాక్స్ పరిధిలోకి వెళ్తారు. స్టాండర్డ్ డిడక్షన్‌ను కొత్త పన్ను విధానంలో రూ. 50 వేల నుంచి ఇప్పుడు రూ. 75 వేలకు పెంచింది. పాత పన్ను విధానంలో అస్సలు మార్చలేదు. ఇక్కడ ఇది రూ. 50 వేలుగానే ఉంది. ఫ్యామిలీ పెన్షనర్లకు రూ. 15 వేల నుంచి రూ. 25 వేలకు పెంచింది ప్రభుత్వం. వ్యవసాయేతర స్థిరాస్తి క్రయవిక్రయ ట్రాన్సాక్షన్స్‌లో వాస్తవ ధర, స్టాంప్

**బడ్జెట్‌లో ప్రతిపాదించిన మార్పుల ప్రకారం.. కొత్త పన్ను విధానంలో పన్ను శ్లాబులు మారాయి. రూ. 3 లక్షల వరకు ఎలాంటి పన్ను లేదు. ఇక గతంలో రూ. 3-6 లక్షలపై 5 శాతం పన్ను ఉండగా.. ఇప్పుడు ఈ ఇన్‌కం బ్రాకెట్‌ను రూ. 3-7 లక్షలకు చేర్చిన సంగతి తెలిసిందే. అంటే ఇక్కడ రూ. 7 లక్షల వరకు ఆదాయంపైనా 5 శాతం పన్నే ఉంటుంది. రూ. 6-9 లక్షల శ్లాబుకు 10 శాతంగా ఉండగా.. దీనిని రూ. 7-10 లక్షలకు సవరించింది.**

డ్యూటీల్లో ఏది ఎక్కువ ఉంటే దానిని పరిగణనలోకి తీసుకొని ఒక శాతం మూలం వద్ద పన్ను కోత విధించాలని స్పష్టం చేసింది. రూ. 50 లక్షలకు మించి విలువ ఉన్నప్పుడు ఇది వర్తిస్తుంది. ఆదాయపు పన్ను వివాదాలకు సంబంధించినటువంటి పరిష్కారాల కోసం వివాద్ సే విశ్వాస్ స్కీంను 2020లో కేంద్రం తీసుకొచ్చింది. దీనిని కొనసాగింపుగా బడ్జెట్‌లో వివాద్ సే విశ్వాస్ 2.0 ను ప్రభుత్వం ప్రతిపాదించింది. మరోవైపు పాన్ కార్డు దరఖాస్తు, ట్యాక్స్ రిటర్న్ ఫైల్ చేసే సమయంలో ఆధార్ నంబర్, ఎన్‌రోల్‌మెంట్ ఐడీ రెండింట్లో ఏదో ఒకటి సరిపోయేది. ఇక మీదట కేవలం ఆధార్ సంఖ్యను మాత్రమే వినియోగించాలి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన బాండ్లపై వచ్చిన వడ్డీకి మూలం వద్ద పన్ను కోత 10 శాతం వర్తిస్తుంది. కంపెనీ షేర్ల బైబ్యాక్ చేసినప్పుడు ఇప్పటి వరకు సంస్థలకు పన్ను బాధ్యత ఉండేది. ఇప్పుడు మాత్రం ఇది వాటాదారులకు బదిలీ అయిందని గుర్తుంచుకోవాలి. అంటే డివిడెండ్ల తరహాలోనే షేర్ల బైబ్యాక్ సమయంలో కూడా పన్ను వర్తిస్తుంది. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్‌లో కాంట్రాక్టును విక్రయిస్తే .. ఆప్షన్ ప్రీమియంపై సెక్యూరి టీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ 0.0625 శాతం నుంచి 0.1 శాతానికి పెరగనుంది. ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై ఇది 0.02 శాతంగా ఉంది.

# విమానం బాడీపై బుల్లెట్ల ఆనవాళ్లు.. కజిక్ ప్రమాదం వెనుక కుట్ర

ప్రయాణికులతో వెళ్తున్న విమానం గాల్లో ఉండగా నియంత్రణ కోల్పోవడంతో నేరుగా భూమిపైకి దూసుకువచ్చింది. ఈ క్రమంలోనే భూమిని తాకగానే పేలిపోవడంతో భారీ ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఈ విమానంలో సిబ్బంది, ప్రయాణికులు సహా మొత్తం 67 మంది ఉన్నారు. ఈ ఘోర ప్రమాదంలో 42 మంది ప్రాణాలు కోల్పోగా.. 25 మంది ప్రాణాలతో బయటపడ్డారు. వారిలో కొందరికి స్వల్ప గాయాలు అయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. 11 ఏళ్ల బాలిక, 16 ఏళ్ల బాలుడు సహా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అయితే, ఈ ఘటన వెనుక కుట్ర కోణం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కజకిస్థాన్‌లో అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ప్రయాణికుల విమానం కుప్పకూలిన ఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 40 మందికి పైగా మృతి చెందగా పలువురు గాయపడ్డారు. ప్రమాద సమయంలో విమానంలో 67 మంది ప్రయాణికులు, ఐదుగురు సిబ్బందితో కలిపి మొత్తం 72 మంది ఉన్నారు. వీరిలో 28 మంది



ప్రాణాలతో బయటపడినట్లు న్యూస్ ఏజెన్సీ రాయిటర్స్ వెల్లడించింది.

అజర్ బైజన్‌లోని బాకు నగరం నుంచి రష్యాలోని గ్రోజ్నికి వెళ్తోన్న విమానం బుధవారం కజికిస్థాన్‌లోని ఆక్టావ్‌లో కూలిపోయింది. పక్షి ఢీకొనడంతో పైలట్ ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు ప్రయత్నిస్తుండగా ప్రమాదం జరిగిందని రష్యా ఏవియేషన్ చెబుతుండగా.. ప్రమాద దృశ్యాలను చూసిన నెటిజన్లు మాత్రం పలు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. ఆ సమయంలో రష్యా - ఉక్రెయిన్ మధ్య దాడులు జరగడమే అందుకు కారణం. దానిని కీవ్‌కు చెందిన డ్రోన్‌గా భావించడం వల్లే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ కూల్చివేసినట్లు అనుమానిస్తున్నారు. ఉక్రెయిన్ డ్రోన్ దాడులను రష్యా తిప్పికొడుతున్న సమయంలోనే పైలట్ అప్రమత్తమై ఓ కాల్ పంపించారని కొన్ని మీడియా సంస్థల కథనాలు పేర్కొన్నాయి. అలాగే కొన్ని చిత్రాల్లో విమానం బాడీపై బుల్లెట్ ఆనవాళ్లు కనిపించినట్లు వెల్లడించాయి. అయితే, ఈ కథనాలపై కజఖ్‌స్థాన్ డిప్యూటీ ప్రధానిని మీడియా ప్రశ్నించగా కచ్చితమైన సమాధానం రాలేదు.

పక్షి ఢీకొట్టిన తర్వాత అత్యవసర పరిస్థితి తలెత్తడంతో.. విమానాన్ని ఆక్టావ్‌కు దారి మళ్లించి అత్యవసరంగా ల్యాండింగ్ చేయాలని పైలట్లు భావించారని రష్యా పౌర విమానయాన ప్రాధికార సంస్థ 'రొసావియాత్సియా' తెలిపింది. అత్యవసర ల్యాండింగ్ క్రమంలో విమానం నియంత్రణ కోల్పోయిందని,. ఆక్టావ్‌కు 3 కిలోమీటర్ల దూరంలో ఏటవాలుగా కిందకు దిగి నేలను బలంగా ఢీకొట్టిందని వెల్లడించింది. దీంతో విమానం ముక్కలై.. మంటలు చెలరేగాయని పేర్కొంది. ఈ ప్రమాదం తాలూకు వీడియోలు సోషల్‌మీడియా వైరల్‌గా మారాయి.

మరోవైపు, ప్రపంచమంతా క్రిస్మస్ పండగని జరుపుకుంటుంటే రష్యా, ఉక్రెయిన్ మాత్రం ఢీ అంటే ఢీ అంటూ దాడులకు పాల్పడ్డాయి. ఉక్రెయిన్‌లోని ప్రధాన విద్యుత్తు కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని 70కిపైగా క్షిపణులు, 100కుపైగా డ్రోన్లతో రష్యా విరుచుకుపడింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్వయంగా ఈ వివరాలను వెల్లడించారు. రష్యా ప్రయోగించిన వాటిలో బాలిస్టిక్ మిసైల్స్ కూడా ఉన్నాయని తెలిపారు. తాము కనీసం 50 క్షిపణులు, పలు డ్రోన్లను కూల్చివేసినట్లు వెల్లడించారు. అటు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉద్దేశపూర్వకంగానే క్రిస్మస్ రోజున తమపై దాడులు జరిపించారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలిడిమీర్ జెలెన్‌స్కీ ఆరోపించారు.

# భారత్ నెత్తిన చైనా మరో బాంబ్..

## టిబెట్ వద్ద ప్రపంచంలోనే అతిపెద్ద హైడ్రోపవర్ డ్యామ్

ప్రపంచలోనే అత్యంత పెద్ద హైడ్రో ప్రాజెక్ట్ చైనాలో ఉంది. యాంగ్జి కియాంగ్ నదిపై నిర్మించిన త్రీ గోర్జెస్ డ్యామ్ వల్ల భూమికి భారీ ముప్పు ఉందని, ఇది భూమిని ప్రభావితం చేస్తోందని ఇటీవల ఓ అధ్యయనం వెల్లడించింది. దీని వల్ల భూభ్రమణ వేగం తగ్గిపోయిందని తెలిపింది. ఇక, ఈ ప్రాజెక్ట్ కారణంగా జీవారణం కూడా దెబ్బతింది. ఈ క్రమంలో చైనా దీనికి మూడు రెట్ల సామర్థ్యంతో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతోంది.

సరిహద్దుల్లో పాకిస్థాన్ కంటే చైనా రూపంలోనే పెను ప్రమాదం పొంచి ఉంది. ఓవైపు వివాదాలను పరిష్కరించుకుందామని చెబుతూనే.. ఇంకోవైపు కొత్త సమస్యలను సృష్టిస్తోంది. తాజాగా, జలవిద్యుత్ కోసం ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్ నిర్మాణానికి డ్రాగన్ ఆమోదం తెలిపింది. సరిహద్దుల్లోని టిబెట్‌లో యార్లంగ్ జంగ్బో నది (బ్రహ్మపుత్ర) సామర్థ్యాన్ని అలాగే ప్రత్యేకమైన ఇంజనీరింగ్ సవాళ్లను అందిస్తుంది. ఇంజినీరింగ్ ఖర్చులతో సహా నిర్మాణ వ్యయం త్రీ గోర్జెస్ డ్యామ్ (254.2 బిలియన్ యువాన్లు (%వి%34.83 బిలియన్లు)కు కంటే నాలుగు రెట్లు అధికంగా ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు.

అయితే, ఈ ప్రాజెక్ట్ వల్ల టిబెట్ పీఠభూమిలోని పర్యావరణంతో పాటు ఎంతమంది ప్రజలు ప్రభావితవుతారనేది మాత్రం అధికారికంగా వెల్లడించలేదు. కానీ చైనా అధికారుల ప్రకారం.. చైనా జలవిద్యుత్ సామర్థ్యంలో మూడింట ఒక వంతు మాత్రమే ఉండే టిబెట్‌లోని ప్రాజెక్టులు...పర్యావరణంపై లేదా దిగువకు నదీ ప్రవాహాలపై పెద్ద ప్రభావం ఉండదు. అయినప్పటికీ, భారత్, బంగ్లాదేశ్‌లు మాత్రం ఈ డ్యామ్ గురించి ఆందోళన లేవనెత్తుతాయి. ఈ ప్రాజెక్ట్ స్థానిక జీవావరణాన్ని మాత్రమే కాకుండా బ్రహ్మపుత్ర



దిగువ భాగంలో ఈ ప్రాజెక్ట్ నిర్మించనున్నట్లు అక్కడి మీడియా కథనాలు ప్రచురించాయి. ఈ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 300 బిలియన్ కిలోవాట్ అవర్స్ అని 2020లో చైనాకు చెందిన పవర్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ అంచనావేసింది. ప్రస్తుతం అతి పెద్ద డ్యామ్ త్రీగోర్జెస్ సామర్థ్యం కంటే (88.2 బిలియన్ కిలోవాట్ అవర్స్) మూడు రెట్లు అధికం.

చైనా ఉమ్మడి లక్ష్యాలు, ఉద్దీపన పరిశ్రమలైన ఇంజినీరింగ్, టిబెట్‌లో ఉద్యోగ కల్పనలో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషించనుందని చైనా అధికారిక వార్త ఏజెన్సీ జున్హు నివేదించింది. యార్లంగ్ జంగ్సో నది కేవలం 50 కిలోమీటర్ల తక్కువ పరిధిలోనే 2000 మీటర్ల ఎత్తు నుంచి మైదానంలోకి ప్రవేశిస్తుంది. ఇది భారీ ఎత్తున జలవిద్యుత్ నది ప్రవాహం, గమనాన్ని కూడా మార్చే అవకాశం ఉంది. ఇప్పటికే దీనికి ఎగువ ప్రాంతంలో చైనా జలవిద్యుత్ ప్రాజెక్టులు నిర్మించింది. టిబెట్‌లో జన్మించిన బ్రహ్మపుత్ర నది.. భారత్‌లోకి అసోం ద్వారా ప్రవేశించి.. తర్వాత బంగ్లాదేశ్ మీదుగా బంగాళాఖాతంలో కలుస్తుంది. ఈశాన్య రాష్ట్రాలకు అత్యంత కీలకమైన ఈ నదీ జలాల ప్రవాహం, పంపిణీ వంటి అంశాలపై సమాచార మార్పిడి కోసం భారత్-చైనాల మధ్య ఒప్పందం ఉంది. అసోం దుఃఖదాయినిగా గుర్తింపు పొందిన బ్రహ్మపుత్రకు వర్షాకాలంలో విపరీతమైన వరదలు వస్తుంటాయి. అసోం, బంగ్లాదేశ్‌లో అపార నష్టం వాటిల్లుతుంది. ఒకవేళ, ఈ ప్రాజెక్ట్ పూర్తయితే భారత్‌కు ఇబ్బందికర పరిస్థితి నెలకుంటుంది.

# సిరియాలో హింసాత్మక ఘర్షణలు..



సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్ పాలనలో వేలాది మంది ఖైదీలకు మరణశిక్ష విధించిన ఓ అధికారిని ప్రస్తుత ప్రభుత్వం అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించింది. ఈక్రమంలోనే పెద్ద ఎత్తున ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఓవైపు బలగాలు కాల్పులు జరుపుతుంటే మరోవైపు సాయుధులు ఎదురు కాల్పులు జరపారు. ఈ ఘటనలో మొత్తం 17 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇటీవలే తిరుగుబాటుదారులు సిరియాను వారి అధీనంలోకి తీసుకోగా.. అధ్యక్షుడు బషల్ అల్ అసద్ అక్కడి నుంచి రష్యాకు పారిపోయారు. ఇక అప్పటి నుంచి కొత్త ప్రభుత్వమే సిరియాను పాలిస్తోంది. అన్ని గొడవలు తగ్గి దేశం శాంతియుతంగా నడుస్తుందనుకుంటే.. పలు చోట్ల హింసాత్మక ఘటనలు ఇంకా చెలరేగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మాజీ అధ్యక్షుడు అసద్ పాలనలో వేలాది మంది ఖైదీలకు అన్యాయంగా మరణశిక్ష విధించిన ఓ అధికారిని అరెస్ట్ చేసేందుకు కొత్త ప్రభుత్వంలోని బలగాలు వెళ్లాయి. ఈక్రమంలోనే రెండు వర్గాల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మొత్తం 17 మంది చనిపోగా.. 10 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి.

**అవసరం లేకపోయినా మరణ శిక్షలు విధిస్తూ.. అమాయక ప్రజల ప్రాణాలు తీసిన ఆ అధికారిని అరెస్ట్ చేయాలని అల్ జోలానీ ప్రభుత్వం బలగాలకు సూచించింది. దీంతో వాళ్లు సదరు అధికారిని అరెస్ట్ చేసేందుకు టార్టస్ ప్రావిన్సులో ఉన్న అతడి ఇంటికి వెళ్లారు. ఈక్రమంలోనే రెండు వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకున్నారు.**

అసద్ దేశం విడిచి పారిపోయిన తర్వాత నుంచి దేశాధ్యక్ష పదవిని అబు మహ్మద్ అల్ జోలానీ చేజిక్కించుకున్నారు. ఈ ఘటనలో సిరియా ప్రజలు అంతా పండుగ చేసుకున్నారు. 50 ఏళ్లుగా కుటుంబ నియంత పాలను చూశామని.. ఇప్పుడు స్వేచ్ఛగా బతకొచ్చు అనుకుంటూ కలలు కన్నారు. ఆ దిశగానే అల్ జోలానీ ప్రభుత్వం కూడా అడుగులు వేసింది. కానీ తాజాగా జరిగిన ఓ ఘటనలో మరోసారి హింస చెలరేగింది. ముఖ్యంగా అసద్ పాలన సమయంలో సైనిక న్యాయ విభాగం డైరెక్టర్, ఫీల్డ్‌కోర్ట్ చీఫ్‌గా మహమ్మద్ కంజో హాసన్ బాధ్యతలు నిర్వహించారు.

అయితే మహమ్మద్ కంజో హాసన్ అన్యాయంగా అనేక మంది ఖైదీలకు మరణశిక్షలు విధించారని ఆరోపణలు ఎదుర్కుంటున్నారు. అవసరం లేకపోయినా మరణ శిక్షలు విధిస్తూ.. అమాయక ప్రజల ప్రాణాలు తీసిన ఆ అధికారిని అరెస్ట్ చేయాలని అల్ జోలానీ ప్రభుత్వం బలగాలకు సూచించింది. దీంతో వాళ్లు సదరు అధికారిని అరెస్ట్ చేసేందుకు టార్టస్ ప్రావిన్సులో ఉన్న అతడి ఇంటికి వెళ్లారు. ఈక్రమంలోనే రెండు వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకున్నారు.

దీంతో కొత్త ప్రభుత్వంలోని మొత్తం 14 మంది జనరల్ సెక్యూరిటీ అధికారులు ప్రాణాలు కోల్పోయారు. అలాగే ముగ్గురు సాయుధులు కూడా మృతి చెందారు. అంతేకాకుండా మరో 10 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ విషయాన్ని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమాన్ రైట్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఇదిలా ఉండగా.. అసద్ పాలన సమయంలో చివరి 13 ఏళ్లలోనే మొత్తం 5 లక్షలకు పైగా ఖైదీలకు మరణ శిక్షలు విధించారు. దీన్ని చూస్తుంటేనే అసద్ పాలనలో ఎన్ని దుర్మార్గాలు జరిగాయో, ప్రజలపై ఎంత కఠినంగా వ్యవహరించారో అర్థం అవుతుంది.



# నగరవాసులకు అలర్ట్..

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ నగర వాసులకు అలర్ట్. నగర పరిధిలో మీటర్ లేని నల్లా కనెక్షన్లపై హైదరాబాద్ జల మండలి (వాటర్ బోర్డు) కఠిన చర్యలకు సిద్ధమైంది. ఉచిత తాగునీటి పథకం కారణంగా తగ్గిన ఆదాయాన్ని తిరిగి పెంచుకోవడానికి, ఇప్పుడు అన్ని నల్లా కనెక్షన్లకు మీటర్లను తప్పనిసరి చేయాలని బోర్డు నిర్ణయించింది. ఈ సంస్కరణల ద్వారా నీటి వినియోగాన్ని పారదర్శకంగా పర్యవేక్షించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

హైదరాబాద్‌లో ఉచిత తాగునీటి పథకం కింద అర్హత ఉన్న ప్రతి కనెక్షన్‌కు నెలకు 20,000 లీటర్ల నీటిని ఉచితంగా అందిస్తున్నారు. నగరంలో ఉన్న మొత్తం 9.73 లక్షల నల్లా కనెక్షన్లలో కేవలం 4.70 లక్షల కనెక్షన్లు (44%) మాత్రమే ఈ పథకంలో చేరాయి. మీటర్లు ఉన్న వినియోగదారులు 20 వేల లీటర్ల వరకు జీరో బిల్లు చెల్లిస్తుండగా.. అంతకు మించి వినియోగిస్తే అదనపు నీటికి బిల్లు చెల్లిస్తున్నారు.

అయితే, గ్రేటర్ హైదరాబాద్‌లో 5 లక్షల కనెక్షన్లకుపైగా మీటర్లు లేవు. ఈ కనెక్షన్లలో నీటి వినియోగంపై సరైన లెక్కలు లేకపోవడంతో జల మండలికి భారీగా ఆదాయం నష్టం జరుగుతోంది. మురికివాడల్లోని పేద కుటుంబాలకు మీటర్లు లేకపోయినా ఉచిత పథకాన్ని వర్తింపజేస్తున్నప్పటికీ, ఇతర ప్రాంతాల్లోని భవనాల్లోనివారు మీటర్లు లేకుండానే ఇష్టానుసారం నీటిని వాడుకుంటున్నారు. వీరు నల్లా పైపు సైజు ఆధారంగానే బిల్లులు చెల్లిస్తుండడంతో, వాస్తవ వినియోగానికి, బిల్లులకు మధ్య పొంతన ఉండడం లేదు. దీని వల్ల బోర్డుకు రావాల్సిన ఆదాయం రావడం లేదు.

ఉచిత తాగునీటి పథకం ప్రారంభం తర్వాత జల మండలికి నెలకు దాదాపు రూ. 30 కోట్ల ఆదాయం తగ్గింది. ప్రభుత్వం ఈ పథకానికి ప్రతీ ఏటా రూ. 300 కోట్లు కేటాయిస్తున్నప్పటికీ నిధులు మాత్రం రూ. 200 కోట్లకు మించి విడుదల చేయడం లేదు. ఈ నేపథ్యంలో జల మండలి తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి పలు సంస్కరణలను చేపడుతోంది. ఇందులో భాగంగా, మీటర్లు లేని వినియోగదారులు మీటర్లను ఏర్పాటు చేసుకోవడానికి కొంత గడువు ఇవ్వాలని బోర్డు నిర్ణయించింది.

ఈ గడువులోగా మీటర్లను ఏర్పాటు చేసుకోని వారికి సాధారణ ఛార్జీలకు అదనంగా జరిమానా విధించేందుకు అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ చర్యల ద్వారా అన్ని కనెక్షన్లకు మీటర్లను తప్పనిసరి చేసి, నీటి వినియోగాన్ని నియంత్రించవచ్చని తద్వారా జల మండలి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచవచ్చని భావిస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల నీటి వృథా కూడా తగ్గే అవకాశం ఉంది.

# రేపటి నుంచి వైన్ షాప్స్ బంద్..



హైదరాబాద్: గణేశ్ ఉత్సవాల ముగింపు సందర్భంగా హైదరాబాద్‌లో వైన్ షాపులు రెండు రోజులు మూసివేయాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 6వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 7వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లు మూసివేయనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే.. స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్ లకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చారు. అధికారులు తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా శాంతిభద్రతల పరిరక్షణకు, భక్తులు ఇబ్బందులు లేకుండా నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొనేందుకు దోహదపడనున్నాయి.

**జిల్లా స్థాయిలో నిబంధనలు..**

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లోనూ ఇదే తరహా ఆంక్షలు అమలవుతున్నాయి. ఆదిలాబాద్‌లో ఈ నెల 4వ తేదీ నుంచి.. అంటే రేపు ఉదయం 6 గంటల నుంచి.. 6వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ప్రాంతాలవారీగా వైన్ షాపులు బంద్ చేయాలని స్థానిక అధికారులు ఆదేశించారు. పెద్దపల్లితో సహా పలు జిల్లాల్లో ఈనెల 5న మద్యం దుకాణాలు మూసివేయాలని కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయాలు నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా.. సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు తీసుకున్నారు. గణేష్ నిమజ్జనం సమయంలో తాగి వాహనాలు నడిపి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో.. ఈ చర్యలు రవాణా భద్రతకు కూడా తోడ్పడనున్నాయి.

ఈ నెల 6, 7 తేదీలలో హైదరాబాద్ నగరంలో భారీగా వినాయక నిమజ్జనం జరగనుంది. ముఖ్యంగా ఖైరతాబాద్ బడా గణేష్ నిమజ్జనం సెప్టెంబర్ 6వ తేదీన జరగనుంది. ట్యాంక్ బండ్‌పై ఈ రెండు రోజులు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీనికి అనుగుణంగా పోలీసులు ట్రాఫిక్ నియంత్రణలను అమలు చేయనున్నారు. నిమజ్జనం కార్యక్రమం సులభంగా.. భద్రంగా జరిగేలా పోలీసులతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలు పటిష్ఠమైన ఏర్పాట్లు చేస్తున్నాయి. పెద్ద పెద్ద గణపతి విగ్రహాల నిమజ్జనం సమయంలో ప్రత్యేక క్రేన్‌లు, ఇతర రక్షణ చర్యలు చేపట్టనున్నారు. ఈ నిబంధనలు భక్తులు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. ఇదిలా ఉండగా.. సెప్టెంబర్ 6న నిర్వహించే ఈ శోభాయాత్రకు కేంద్ర హోం మంత్రి అబిత్ షా రానున్నారు. బడా గణేష్ నిర్వాహకులు భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆహ్వానం మేరకు హోం మంత్రి అమిత్ షా పాల్గొనబోతున్నారు.

# తెలంగాణలో రైతులకు తీపి కబురు..





తెలంగాణ: పంట సాగు చేసే రైతులకు యూరియా ఎరువుల కొరత పెద్ద సమస్యగా మారింది. పంటల పెరుగుదల, దిగుబడుల పెరుగుదలకు అవసరమైన ప్రధాన ఎరువుగా యూరియా ఉపయోగిస్తారు. అయితే సరఫరాలో అంతరాయం కలిగిన ప్రతిసారీ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల వరుస వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన సందర్భంలో రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. పంటలు రక్షించుకోవాలంటే సమయానికి యూరియా అందుబాటులో ఉండాలి.

కానీ గిడ్డంగుల్లో సరఫరా తక్కువగా ఉండటంతో ఈ సారి రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇలా.. యూరియా అందుబాటులో లేక పంటల సాగులో సమస్యలు ఎదుర్కొంటున్న రైతులకు ప్రభుత్వం సకాలంలో సహాయం అందించేందుకు ముందుకొచ్చింది. ఇప్పటికే రాష్ట్రానికి 9 వేల టన్నుల యూరియా చేరగా.. రాత్రి 5 వేల టన్నుల సరఫరా జరగనుంది. అదేవిధంగా వచ్చే వారం రోజుల్లో మొత్తం 27,470 టన్నుల యూరియా రాబోతుందని వ్యవసాయశాఖ అధికారులు వెల్లడించారు.

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సరఫరా ప్రక్రియను పర్యవేక్షిస్తూ.. ఎరువుల పంపిణీని సక్రమంగా నిర్వహించాలని జిల్లా స్థాయి అధికారులకు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా వరదల కారణంగా నష్టపోయిన రైతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. వరదల వల్ల పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో 5 రోజుల్లోగా పూర్తి స్థాయి సర్వే చేసి.. నష్టపోయిన రైతులకు సహాయ చర్యలు చేపట్టేలా సంబంధిత శాఖలను ఆదేశించారు. నష్టపోయిన రైతులకు ఎకరాలకు రూ.10 వేల చొప్పున ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పలు జిల్లాల్లో పంటలు ముంపుకు గురై రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అటువంటి పరిస్థితుల్లో యూరియా సరఫరా పెరగడం రైతులకు ఊరట కలిగించే అంశంగా చెప్పుకోవచ్చు. సరఫరా అయిన యూరియాను ప్రభుత్వ గిడ్డంగుల ద్వారా సకాలంలో అందుబాటులోకి తేవాలని.. ఎక్కడా నిల్వలు లేకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.

యూరియా సరఫరా సక్రమంగా జరిగితే రాబోయే సాగులో పెద్ద సమస్యలు రాకుండా ఉంటాయి. రైతులు పంటల పెరుగుదలకు అవసరమైన ఎరువులను పొందగలిగితే.. దిగుబడులు కూడా పెరిగే అవకాశం ఉంది. రైతుల సమస్యలను ప్రభుత్వం సమయానికి గుర్తించి చర్యలు తీసుకోవడం పట్ల రైతు సంఘాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఎలాంటి ఆలస్యం లేకుండా రైతులకు ఎరువులను సరఫరా చేయాలని కోరుతున్నారు.

# కొత్తగా మరో మెడికల్ కాలేజీ..



తెలంగాణ: కొత్తగా మరో మెడికల్ కాలేజీ అందుబాటులోకి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్ మండల కేంద్రంలో కొత్త మెడికల్ కాలేజీ మంజూరైంది. నేషనల్ మెడికల్ కమిషన్ ఈ కాలేజీకి 50 ఎంబీబీఎస్ సీట్లతో అనుమతిస్తూ ఇవాళ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ ఏడాది నుంచే కొడంగల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హర్షం వ్యక్తం చేస్తూ.. ఆరోగ్య శాఖ కార్యదర్శిని, మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులను అభినందించారు.

కొడంగల్ మెడికల్ కాలేజీతో కలిపి తెలంగాణలో ప్రభుత్వ వైద్య కళాశాలల సంఖ్య 34కు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం మెడికల్ కళాశాల్లో సీట్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకుంటే... ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో ప్రస్తుతం 8,340 కంటే ఎక్కువ ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో అందుబాటులో ఉన్న సీట్లు 4,100 కంటే ఎక్కువగా ఉన్నాయి. ఇక వైద్య విద్యలో స్థానికతపై సుప్రీంకోర్టు జీవో 33ని సమర్థించింది. దీంతో ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల కౌన్సెలింగ్‌కు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. ఈ తీర్పు తర్వాత వైద్య విద్యా మండలి ఒకట్రెండు రోజుల్లోనే మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభించనుంది.

ఈ నిర్ణయంతో ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల కౌన్సెలింగ్‌కు ఎదురైన అడ్డంకులు తొలగిపోయాయి. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. స్థానిక కోటా 85 శాతం కింద ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు ఇంటర్ వరకు వరుసగా నాలుగు సంవత్సరాలు తెలంగాణలో చదివి ఉండాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిబంధన సరైనదేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. శాశ్వత నివాసం ఉన్నవారు వరుసగా నాలుగేళ్లు రాష్ట్రంలో చదవాల్సిన అవసరం లేదని గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టేసింది. ఉద్యోగరీత్యా ఇతర రాష్ట్రాలకు బదిలీ అయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వరంగ సంస్థల అధికారులు, అఖిల భారత సర్వీసు అధికారులు, కేంద్ర సాయుధ బలగాల ఉద్యోగుల పిల్లలకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చింది. ఈ మేరకు కొత్త జీవో జారీ చేయాలని ప్రభుత్వానికి సూచించింది. గతంలో కోర్టు ఉత్తర్వుల మేరకు ప్రవేశాలు పొందిన విద్యార్థుల అర్హతకు సుప్రీంకోర్టు రక్షణ కల్పించింది. వారి ప్రవేశాలను మార్చవద్దని ఆదేశించింది.

సుప్రీంకోర్టు తీర్పుతో వైద్య విద్య కోర్సుల కౌన్సెలింగ్ ప్రక్రియకు లైన్ క్లియర్ అయ్యింది. కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం త్వరలో కౌన్సెలింగ్ ప్రక్రియను చేపట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా మినహాయింపు పొందిన ఉద్యోగుల పిల్లల కోసం జీవో 33కు సవరణలు చేస్తూ కొత్త జీవో తీసుకురానుంది. ఈ నెల 10 నాటికి మొదటి విడత కౌన్సెలింగ్ ప్రారంభం అయ్యే అవకాశం ఉంది.

# ప్రియుడి మోజులో భర్తను, కూతురిని కడతేర్చిన మహిళ..

జయశంకర్ భూపాలపల్లి: జిల్లాలో ఒక భయంకరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. వివాహేతర సంబంధం కోసం ఒక మహిళ కన్న కూతురి, కట్టుకున్న భర్తను దారుణంగా హత్య చేసింది. అంతేకాదు తన నేరాన్ని కప్పిపుచ్చు కోవడానికి నరబలి డ్రామా ఆడి పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. అనంతరం అనుమానాస్పద ప్రవర్తనతో పోలీసులకు చిక్కింది.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వడితల గ్రామంలో దారుణం వెలుగులోకి వచ్చింది. వివాహేతర సంబంధం కోసం ఒక మహిళ తన భర్తను, 22 ఏళ్ల కూతురిని దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆమె తన నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి సినీ ఫక్కీలో నరబలి డ్రామా కూడా ఆడినట్లు పోలీసులు తెలిపారు.

వడితల గ్రామానికి చెందిన కవిత భర్త పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఇదే సమయంలో కవిత అదే గ్రామానికి చెందిన ఒక యువకుడితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ విషయం తన భర్తకు తెలిసిపోతుందని భయపడిన కవిత.. ప్రియుడితో కలిసి జూన్ 25న భర్తను చంపింది. అనంతరం గుండెపోటుతో అతడు చనిపోయినట్లు నమ్మించి అంత్యక్రియలు కూడా పూర్తి చేసింది. కొంతకాలం తర్వాత తన వివాహేతర సంబంధం గురించి కూతురు వర్షిణి (22)కి కూడా తెలుస్తుందని అనుమానించిన కవిత.. ఆమెను కూడా అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకుంది. ప్రియుడి తో కలిసి వర్షిణిని చంపి ఆమె మృతదేహాన్ని భూపాలపల్లి–కాటారం హైవే పక్కన అడవిలో పడేసింది.

నరబలిగా చిత్రీకరించే ప్రయత్నం

పోలీసులను తప్పుదోవ పట్టించడానికి కవిత ఒక పథకం వేసింది. కూతురి మృతదేహాన్ని పడేసిన చోట చుట్టూ నిమ్మకాయలు, పసుపు, కుంకుమ చల్లి, మృతదేహం పక్కన వర్షిణి ఆధార్ కార్డు పెట్టింది. ఇది క్షుద్రపూజలు చేసి నరబలి ఇచ్చినట్లుగా కనిపించేలా చేసింది. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులకు కవిత తీరుపై అనుమానం కలిగింది. ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా.. దారుణమైన నిజాలు బయటపడ్డాయి.

విచారణలో కవిత రెండు నెలల క్రితం ప్రియుడితో కలిసి భర్తను, ఇప్పుడు కూతురిని హత్య చేసినట్లు ఒప్పుకుంది. అంతేకాకుండా ఆమె మరో హత్యకు కూడా ప్లాన్ చేస్తున్నట్లు తేలింది. ఈ హత్యల వెనుక కవితకు ప్రియుడిపై మోజు, ఆస్తిపై ఉన్న ఆశ కూడా ఒక కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు కవితను, ఆమె ప్రియుడిని అరెస్ట్ చేసి కటకటాల వెనక్కి పంపారు. ఈ దారుణ ఘటన స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# హరీష్‌పై సంచలన ఆరోపణలు..



తెలంగాణ: బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన ఎమ్మెల్సీ కవిత తొలిసారిగా స్పందించారు. జాగృతి ఆఫీసులో మీడియా సమావేశం నిర్వహించిన ఆమె.. తనపై కుట్రలు జరుగుతున్నాయన్నారు. హరీష్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి కుట్రలకు తెరలేపారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే.. హరీష్, రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి ఒకే విమానంలో ప్రయాణం చేశారని ఆరోజే తనపై కుట్రకు తెరలేపారన్నారు. ' నాపై అక్రమ కేసులు పెట్టి తీహార్ జైలు నుంచి వచ్చిన తర్వాత ప్రజాక్షేత్రంలో పని చేశా. హాస్టల్స్, గురుకులాల్లో జరిగుతున్న అక్రమాలపై మాట్లాడా. బీసీల కోసం, మహిళలకు రూ.2500 ఇవ్వాలని ఉద్యమం చేశా. తెలంగాణ తల్లి స్వరూపం మారిస్తే నిరసన తెలిపా. తెలంగాణ ప్రాజెక్టులపై రౌండ్ టేబుల్ పెట్టా. భద్రాచలం గ్రామాలపై పోరాడి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చా. సీఎం సొంత జిల్లాల్లోనూ కార్యక్రమాలు చేపట్టా. గులాబీ కండువా కప్పుకొని.. బీఆర్ఎస్ కార్యకర్తలతో మాట్లాడి 47 నియోజకవర్గాల్లో పర్యటించా. ఇవన్నీ పార్టీ వ్యతిరేక కార్యకలపాలు ఎలా అవుతాయి. పార్టీ పెద్దలు వీటిపై పునరాలించుకోవాలి. బీసీల కోసం మాట్లాడితే వ్యతిరేకత ఎలా అవుతుంది.

నాపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కత్తి కట్టుకొని కొందరు నాపై దుష్ప్రచారం. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడితే అందులో తప్పేముంది. నా తండ్రి చిటికిన వేలు పట్టుకొని ఉద్యమాలు చేశా. ఆయన నుంచే సామాజిక తెలంగాణ స్ఫూర్తిని పొందా. నేను నిన్న చెప్పిన ఇద్దరు పని కట్టుకొని నాపై దుష్ప్రచారం చేశారు. హరీష్, సంతోష్ ఇంట్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అయిపోతదా. దానికి ఇష్టం వచ్చినట్లు స్టోరీలు ఇస్తే సరిపోతుందా..? రామన్నను గడ్డం పట్టుకొని అడుగుతున్నా.. నాపై కుట్రలు జరుగుతుంటే కనీసం ఫోన్ చేసి అడగరా..? 103 రోజులవుతుంది. ఒక్క మాట మాట్లాడిరా..? ఏం జరిగినా నేను కేసీఆర్ గారికి, రామన్నకు హానీ జరనివ్వను.


నాపై జరిగిన కుట్రలు రామన్నపై కూడా జరిగే ఛాన్స్ ఉంది. రేపు ఇదే ప్రమాదం రామన్నకు కూడా పొంచి ఉంది. హరీష్ రావు బీజేపీతో కూడా టచ్‌లో ఉన్నారు. డబ్బు సంపాదించాలని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం నన్ను పార్టీ నుంచి బయటకు పంపారు. రేవంత్, హరీష్ కుమ్మక్కై నాపై కుట్రలు చేశారు. తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు సైట్ మార్చినప్పుడు మంత్రి హరీష్‌రావే కదా?. ఎస్సీ, ఎస్టీ, బీసీ హస్టళ్లకు హరీష్ డెయిరీ నుంచి పాల పంపిణీ జరిగింది. అందులో అవినీతి జరిగితే రేవంత్ సర్కార్ స్పందించలేదు. ఆతర్వాత హరీష్ ట్రబుల్ షూటర్ కాదు.. బబుల్ షూటర్. ట్రబుల్ క్రియెట్ చేసి దీన్ని సాల్వ్ చేసినట్టు చెప్పుకుంటారు. మీడియా మేనేజ్‌మెంట్‌లో హరీష్ సూపర్. తెలంగాణ ఉద్యమం మొదటి నుంచి డే–1 నుంచి హరీష్ రావు లేరు. ఎమ్మెల్యే పదవికి, డిప్యూటీ స్పీకర్ పదవికి కేసీఆర్ రాజీనామా చేస్తుంటే హరీష్‌రావు వద్దన్నారు. నిజామాబాద్‌లో నా ఓటమిలో కూడా కుట్రలు చేశారు. కామారెడ్డిలో కేసీఆర్‌ను కూడా ఓడించే ప్రయత్నం చేశారు. ఇందులో సంతోష్ రావు హస్తం కూడా ఉంది. ' అని కవిత సంచలన ఆరోపణలు చేశారు.

స్పీకర్ ఫార్మాట్‌లో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. దాంతో పాటుగా బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు కవిత వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇళ్లకు తక్కువ ధరకే సిమెంటు, స్టీలు

తెలంగాణ: తమ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సహకరించాలని సిమెంట్, స్టీలు పరిశ్రమలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఈ పథకాన్ని విజయవంతం చేయడంలో పరిశ్రమల పాత్ర కీలకమని ఆయన వెల్లడించారు. మంగళవారం సెక్రటేరియట్‌లో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులతో కలిసి సిమెంట్, స్టీలు పరిశ్రమల యజమానులు, ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ పథకానికి అవసరమైన నిర్మాణ సామగ్రిని తక్కువ ధరలకు, నాణ్యతలో రాజీ పడకుండా అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పేదలందరికీ గృహ వసతి కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం రూ. 22, 500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుందని ఈ భారీ ప్రాజెక్టు ఇప్పటికే ప్రారంభమైందని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ పథకం ద్వారా ఇళ్లు లేని పేదలకు సొంత ఇల్లు సమకూరుతుందని.. ఇది వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని చెప్పారు. మానవీయ కోణాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశ్రమలు తమ వంతు సహకారం అందించాలని డిప్యూటీ సీఎం భట్టి కోరారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం దేశంలోని అన్ని ప్రధాన సిమెంట్, స్టీలు కంపెనీల నుంచి నిర్మాణ సామగ్రిని సమీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన సామగ్రి ధరలను పరిశీలించడానికి ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాలలో ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాలకు సిమెంట్ కంపెనీలు అందిస్తున్న ధరలపై మంత్రులు సమీక్షించారు. 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి సుమారు 50 లక్షల టన్నుల సిమెంట్, 2.75 లక్షల టన్నుల స్టీలు అవసరం అవుతుందని అంచనా వేశారు. ఈ భారీ పరిమాణంలో సామగ్రి అవసరం కావడంతో, పరిశ్రమల సహకారం అనివార్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా.. ఇందిరమ్మ ఇళ్ల పథకం వంటి ఒక చారిత్రక ప్రాజెక్టులో భాగమయ్యే అవకాశం లభించడం తమకు అదృష్టంగా భావిస్తున్నామని సిమెంట్, స్టీలు కంపెనీల ప్రతినిధులు తెలిపారు. త్వరలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మరో సమావేశం నిర్వహించి, ధరలపై తుది నిర్ణయం తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ భాగస్వామ్యం విజయవంతమైతే ఇందిరమ్మ ఇళ్ల పథకం సకాలంలో, నాణ్యతతో పూర్తయ్యే అవకాశం ఉంది.

# ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..



తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ సర్కార్ తీపి కబురు అందించింది. ఆరోగ్య కార్డుల సమస్యకు సానుకూలంగా స్పందించింది. ఉద్యోగుల ఆరోగ్య కార్డులు , ఇతర పెండింగ్ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఉద్యోగ సంఘాలతో సమావేశమై చర్చలు జరిపింది. ఉద్యోగులు చాలా కాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత ఆరోగ్య చికిత్స (క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్) కోసం ఆరోగ్య కార్డులను మంజూరు చేయడానికి ప్రభుత్వం అంగీకరించింది. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ఇతర అధికారులతో కలిసి టీజీఈజాక్ ప్రతినిధులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాస రావు నేతృత్వంలో సుమారు 40 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వం తరపున ఒక అనధికారిక నోట్‌ను కూడా విడుదల చేశారు. ఉద్యోగులకు నగదు రహిత చికిత్స అందించేందు కు ఆరోగ్య కార్డుల మంజూరుకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీనికి సంబంధించి విధివిధానాలను రూపొందించడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలోని అధికారుల కమిటీ ఈ నెల 8న సమావేశమై త్వరలో ఉత్తర్వులు జారీ చేయనుంది. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం నెలకు రూ.700 కోట్ల నుంచి రూ.750 కోట్లు విడుదల చేయడానికి ప్రభుత్వం అంగీకరిం చింది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడితే అంతకంటే ఎక్కువ నిధులు కేటాయించి బిల్లులను క్లియర్ చేస్తామని హామీ ఇచ్చింది. విజిలెన్స్, ఏసీబీ కేసుల కారణంగా రెండేళ్లకు పైగా సస్పెన్షన్‌లో ఉన్న ఉద్యోగులకు పోస్టింగ్స్ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం హామీ ఇచ్చింది.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ..



గుంటూరు: దేశాన్ని ప్రధానంగా పట్టిపీడిస్తున్న సమస్యల్లో ఒకటి నిరుద్యోగం.. అఖండ భారతావనిలో ఏటా లక్షల మంది విద్యార్థులు చదువులు పూర్తి చేసుకుని కాలేజీల నుంచి బయటకు వస్తున్నారు. వీరిలో కొంతమంది ప్రైవేట్ ఉద్యోగాల వైపు వెళ్తుంటే.. మరికొంతమంది యువత ప్రభుత్వ ఉద్యోగాల సాధనే ధ్యేయంగా ఏళ్లకు ఏళ్లు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. సన్నద్ధత ఫలించి, అదృష్టం వరించేది కొంతమందికి

## నిరుద్యోగ యువతకు బంపరాఫర్..

అయితే.. మరికొంతమంది నిరుద్యోగులుగా మారుతున్న పరిస్థితి. ఇక పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వటం కూడా ఖర్చుతో కూడిన ప్రక్రియే. పరీక్షకు దరఖాస్తు చేయడం మొదలుకొని, పరీక్షల సన్నద్ధతకు కావాల్సిన ట్రైనింగ్, మెటీరియల్ ఇదంతా ఖర్చుతో కూడిన వ్యవహారం. అయితే కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాల కోసం ఉచితంగా శిక్షణ అందించనున్నారు. అలాగే కావాల్సిన మెటీరియల్ కూడా ఉచితంగా ఇవ్వనున్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని నిరుద్యోగ యువతకు గుడ్ న్యూస్.. నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను అందించేందుకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. గుంటూరు లక్ష్మీపురం ఎన్ఆర్ఐ కాలేజీ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు ఈ ప్రత్యేక శిక్షణ కేంద్రం వివరాలను ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ఏటా 2.5 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తోందన్నారు ఎమ్మెల్సీ ఆలపాటి రాజా.

అయితే సరైన ట్రైనింగ్ లేకపోవడంతో యువత వాటిని వినియోగించుకోలేకపోతున్నారని అభిప్రాయ పడ్డారు. ఈ నేపథ్యంలో ఏపీ యువతకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పరీక్షల సరళి, సిలబస్ మీద అవగాహన కల్పించేందుకు ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. మరోవైపు మన యువత పోలీస్ ఉద్యోగాల మీదే ఎక్కువగా దృష్టిపెడుతున్నారని మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు అన్నారు. అయితే వీటితో పాటుగా డిఫెన్స్, బ్యాంకింగ్ రంగాలు, రెవెన్యూ, సాంకేతిక రంగాల్లో అనేక ఉద్యోగాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. వాటిపైనా దృష్టి పెట్టాలని సూచించారు. మరోవైపు గుంటూరులో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఇంటర్మీడియట్, డిగ్రీ చదివిన వారికి వేర్వేరుగా ట్రైనింగ్ ఇవ్వనున్నారు. అర్హత పరీక్ష ద్వారా విద్యార్థుల ఎంపిక ఉంటుంది. ఎంపిక చేసిన వారికి ఆరు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇస్తారు. అయితే ఉమ్మడి గుంటూరు జిల్లావాసులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుంది. ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల సరళిపై అవగాహన కల్పిస్తారు. ఏయే సబ్జెక్టులు ఉంటాయనే వివరాలతో పాటుగా, ప్రాక్టీస్ టెస్టులు, మోడల్ పేపర్లు వంటివి అందిస్తూ ట్రైనింగ్ ఇస్తారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు. త్వరలోనే విజయవాడలోనూ ఈ తరహా ప్రత్యేక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

# రేషన్ కార్డుదారులకు బ్యాడ్ న్యూస్..



ఏపీ: పేద ప్రజలకు నిత్యావసర వస్తువులను చౌక ధరలకు అందించేందుకు ప్రభుత్వాలు రేషన్ దుకాణాలను ఏర్పాటు చేశాయి. రేషన్ షాపుల ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ప్రతి నెలా నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తుంటారు. బియ్యం, పంచదార, గోధుమపిండి, రాగులు, వంట నూనె వంటి వస్తువులను ప్రభుత్వం సరఫరా చేస్తూ ఉంటుంది. ఏపీ ప్రభుత్వం కూడా రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేస్తోంది. వైసీపీ హయాంలో ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరఫరా చేయగా.. ఇప్పుడు డీలర్ల ద్వారా దుకాణాల వద్ద సరుకులు పంపిణీ చేస్తున్నారు. అయితే గత కొన్నిరోజులుగా ఏపీలోని రేషన్ కార్డుదారులు కందిపప్పు కోసం ఎదురు చూస్తూ ఉన్నారు. ఈసారైనా అందుతోందా అంటే లేదనే చెప్పాలి.. ఆంధ్రప్రదేశ్‌లోని రేషన్ దుకాణాల్లో సెప్టెంబర్ నెలలో కూడా కందిపప్పు అందడం లేదు. బియ్యం, పంచదార తప్ప కందిపప్పు అడగవద్దనే పరిస్థితి ఉంది. గత ప్రభుత్వ హయాంలోనే రేషన్ దుకాణాలకు కందిపప్పు సరఫరా ఆగిపోయింది. అయితే ఎన్డీఏ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు నెలల పాటు కందిపప్పును కొద్ది మొత్తంలో సరఫరా చేశారు. ప్రస్తుతం మాత్రం పూర్తిగా కందిపప్పు సరఫరా నిలిచిపోయింది. దీంతో రేషన్ కార్డుదారులు ఎప్పుడు కందిపప్పు సరఫరా చేస్తారా అని ఎదురుచూడాల్సిన పరిస్థితి వచ్చింది. ఏపీ పౌరసరఫరాల సంస్థ కార్యాలయం నుంచి జిల్లాలకు కందిపప్పు కేటాయింపులు జరగడం లేదు. దీంతో రేషన్ డీలర్లు బియ్యానికి మాత్రమే డీడీలు కడుతున్నారు. దీంతో రేషన్ దుకాణాల్లో కందిపప్పు లభ్యం కావటం లేదు.

మరోవైపు బహిరంగ మార్కెట్లో కిలో కందిపప్పు ధర రకాన్ని అనుసరించి రూ.120 నుంచి రూ.140 వరకూ ఉంది. అయితే పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం కిలో కందిపప్పును రేషన్ షాపుల ద్వారా రూ.67కే గతంలో అందించింది. దీంతో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం కందిపప్పును అందిస్తున్న ధరకు రెట్టింపు డబ్బులు పెడితే కానీ బహిరంగ మార్కెట్లో కందిపప్పు కొనలేకపోతున్నామని రేషన్ కార్డుదారులు వాపోతున్నారు. ప్రభుత్వం ఇకనైనా రేషన్ షాపులకు కందిపప్పును కేటాయించి.. ప్రజలకు రాయితీ మీద అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కేజీన్నర పులస చేప కోసం ఎగబడిన జనాలు..

ఏపీ: పులస చేపల సీజన్ నడుస్తోంది.. గోదావరి జిల్లాల్లో పులస చేపలు మత్స్యకారుల వలకు దొరుకుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా మరో పులస చేప దొరికింది.. రికార్డు ధరకు విక్రయించారు. మంగళవారం గౌతమీ గోదావరిలో మత్స్యకారులకు పట్టిన పులస చేపను యానాంలోని రాజీవ్ బీచ్‌లో వేలం నిర్వహించగా.. రూ.29 వేలకు అమ్ముడుపోయింది. 1.515 కిలోల పులసను చొల్లంగి ఎదల్లయ్య అనే మత్స్యకారుడు కొనుగోలు చేశాడు. అలాగే 1.400 కేజీల బరువున్న మరో పులస చేప కూడా రూ.28 వేలకు అమ్ముడుపోయింది. వరద తగ్గాక పులస చేపలు దొరికే అవకాశం ఉంది అంటున్నారు. మరోవైపు యానాంలో మంగళవారం మరో పెద్ద పండుగప్ప చేప చిక్కింది. గౌతమీ గోదావరి నది సముద్రంలో కలిసే చోట మత్స్యకారులకు ఈ చేప దొరికింది. దీని బరువు 20.300 కేజీలు. ప్రాన్నుతిప్పకు చెందిన పెమ్మాడి వెంకటేష్ అనే వ్యక్తి దీనిని రూ.16 వేలకు కొన్నారు. ఈ మధ్య కాలంలో ఇంత పెద్ద చేప దొరకడం ఇదే మొదటిసారి అని మత్స్యకారులు చెబుతున్నారు. చేపల్లో పులస ఎంత ముఖ్యమో, ఈ పండుగప్ప



కూడా అంతే ముఖ్యం. ఇందులో ప్రోటీన్ చాలా ఎక్కువ. ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బి-12 వంటి పోషకాలు కూడా ఇందులో పుష్కలంగా ఉన్నాయి. ఈ చేపను గోదావరి జిల్లాల్లో ఇగురు కూరగా, వేపుడుగా వండుకుంటారు. ఈ చేపలు నదుల్లోనూ, సముద్రంలోనూ అన్ని కాలాల్లో దొరుకుతాయి.

మాంసాహార ప్రియులకు పులస చేపంటే ఇష్టపడతారు. ఈ పులస చేపలు ఏడాదికి ఒక సీజన్‌లో మాత్రమే దొరుకుతుంది. పుస్తెలను అమ్ముకునైనా పులసల పులుసును తినాలనే సామెత గోదావరి జిల్లాల్లో ఉంది. జులై నుంచి అక్టోబర్ వరకు ఈ చేపలు దొరుకుతాయి. అందుకే పులస చేపల కోసం జనాలు ఎగబడతారు. ఈ పులస చేపల్ని ఇతర రాష్ట్రాల్లో ఉండే బంధువులకు కూడా బహుమతులుగా పంపిస్తారు. వర్షాకాలంలో గోదావరి నీరు బురదగా ఉంటే పులసల సీజన్ మొదలైనట్టే. సముద్రంలో నదులు కలిసే చోటు నుంచి ఈ చేపలు వస్తాయి. సముద్రం నుంచి ఎంత దూరం నదిలోకి వస్తే అంత రుచిగా ఉంటాయని చెబుతున్నారు. పులసలు సముద్రం నుంచి గోదావరి నదిలోకి ఎదురీదుతూ వచ్చి పిల్లలను పెట్టి తిరిగి వెళ్తాయి. అప్పుడు జాలర్ల వలకు దొరుకుతాయి. గతంతో పోలిస్తే పులస చేపలు ఈ సీజన్‌లో పెద్దగా మత్స్యకారుల వలకు చిక్కలేదు.. ఈ పులస చేపల సంఖ్య కూడా తగ్గుతోందని చెబుతున్నారు. అందుకే ఈ ఏడాది పులస చేపలకు డిమాండ్ పెరిగిందని చెబుతున్నారు.

# ఈ రూట్‌లో స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు..

తిరుమల: వెళ్లే భక్తులకు రైల్వే అధికారులు తీపికబురు చెప్పింది. దసరా, దీపావళి సందర్భంగా వీకెండ్ స్పెషల్ రైళ్లను అక్టోబరు నుంచి నవంబరు వరకు పొడిగించారు. తిరుపతి నుంచి సాయినగర్ షిర్డీతో పాటుగా నరసాపురం నుంచి తిరువణ్ణామలై మధ్య ఈ రైళ్లు నడుస్తున్నాయి. ఈ ప్రత్యేక రైళ్లు అక్టోబరు 5 నుంచి నవంబరు 24 వరకు కొనసాగుతాయని దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నుంచి షిర్డీకి స్పెషల్ రైలు (07637), షిర్డీ నుంచి తిరుపతికి స్పెషల్ రైలు(07638) నవంబరు 24 వరకు రాకపోకలు సాగిస్తాయి. ఈ తిరుపతి షిర్డీ ప్రత్యేక రైలు ఏపీలోని తిరుపతిలో ప్రారంభమై రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడిలో ఆగుతుంది. తెలంగాణ విషయానికి వస్తే.. మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, లింగంపల్లి, వికారాబాద్, జహీరాబాద్ రైల్వే స్టేషన్‌లో ఆగుతుంది. నరసాపురం- తిరువణ్ణామలై (07219-07220) రైలును పొడిగించారు. వీటితో పాటుగా.. హైదరాబాదు- కొల్లాం (07193-07194), హైదరాబాదు- కన్యాకుమారి (07230-07229), కాచిగూడ-మధురై (07191-07192) స్పెషల్ రైళ్లు రేణిగుంట, తిరుపతి మీదుగా నడుస్తాయి.

మరికొన్ని ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణమధ్య రైల్వే నడుపుతోంది. ఈ నెల 14 నుంచి నవంబరు 31 వరకు



విశాఖపట్నం-ఎస్ఎంవిటి బెంగళూరు (08581 ) ప్రతి ఆదివారం నడుస్తుంది. ఈ నెల 15 నుంచి డిసెంబర్ 1వరకు 08582 ఎస్ఎంవీటీ బెంగళూరు-విశాఖపట్నం (ప్రతి సోమవారం) నడుస్తుంది. అక్టోబరు 1 నుంచి నవంబరు 26 వరకు 08547 విశాఖపట్టణం-తిరుపతి (ప్రతి బుధవారం) నడుస్తుంది. అక్టోబరు 2 నుంచి నవంబరు 27 వరకు 08548 తిరుపతి-విశాఖపట్టణం (ప్రతిగురువారం) అందుబాటులో ఉంటుంది. అక్టోబర్ 3 నుంచి నవంబరు 28 వరకు 08579 విశాఖపట్టణం- చర్లపల్లి (ప్రతి శుక్రవారం) నడుస్తుంది. అక్టోబరు 4నుంచి నవంబరు 29వరకు 08580 చర్లపల్లి-విశాఖ పట్టణం (ప్రతి శనివారం) నడవనున్నాయి. అక్టోబర్ 1,8,22, నవంబర్ 5,19,26 తేదీల్లో 07219 నర్సాపూర్-తిరువన్నామలై (ప్రతి బుధవారం) నడుస్తుంది. అక్టోబర్ 2, 9, 23 నవంబర్ 6, 20, 27 తేదీల్లో 07220 తిరు వన్నామలై-నర్సపూర్ (ప్రతిగురువారం) నడుస్తుంది. వీటితో పాటుగా మరికొన్ని రైళ్లు నడవనున్నాయి.

ఈ నెల 5వ తేదీ నుంచి నవంబరు 28 వరకు రైల్ నెంబర్ 07027 చర్లపలి-బ్రహ్మపూర్ (ప్రతి శుక్రవారం) నడపనున్నాయి. 6- నవంబరు 29 వరకు 07028 బ్రహ్మపూర్- చర్లపల్లి (ప్రతి శనివారం) వరకు అందుబాటులో ఉంటాయి. సెప్టెంబర్ 1 నుంచి అక్టోబర్ 13 వరకు 07225 చర్లపల్లి-షాలిమార్ (కోల్‌కతా) ప్రతి సోమవారం నడుస్తాయి. సెప్టెంబర్ 2 నుంచి అక్టోబరు 14 వరకు 07226 షాలిమార్-చర్లపల్లి (ప్రతి మంగళ వారం) అందుబాటులో ఉంటుంది. ఈనెల 13 నుంచి నవంబర్ 29 వరకు 02811 భువనేశ్వర్-యశ్వంత్‌పూర్(ప్రతి శనివారం) రైళ్లు నడుస్తాయి. సెప్టెంబర్ 15 నుంచి డిసెంబరు 1 వరకు 02812 యశ్వంత్ పూర్-భువనేశ్వర్ (ప్రతి సోమవారం) నడుస్తుంది.

# శ్రీవారికి కానుకగా ఖరీదైన బస్సు..

తిరుమల: శ్రీవారికి ప్రతి రోజూ భక్తులు కానుకలు, విరాళాలు సమర్పిస్తుంటారు. డబ్బులు, బంగారం, వెండి, విలువైన వస్తువుల రూపంలో ఈ కానుకలు అందజేస్తుంటారు. కొందరు భక్తులు టీటీడీ ఆధ్వ ర్యంలో నడిచే ట్రస్ట్‌లకు విరాళాలు అందిస్తారు. అయితే తాజాగా మరో భక్తుడు టీటీడీకి ఎలక్ట్రిక్ బస్సును విరాళంగా ఇచ్చారు. 'టీటీడీకి బుధవారం ఉదయం విద్యుత్ బస్సు విరాళంగా అందింది. చెన్నైకి చెందిన స్విచ్ మొబిలిటీ ఆటోమోటివ్ లిమిటెడ్ సిఈవో శ్రీ గణేష్ మణి, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ శ్రీ వెంకటరమణ్ రూ.1.33 కోట్ల విలువైన విద్యుత్ బస్సును అందజేశారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట వాహనం తాళాలను అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పేష్కార్ రామకృష్ణ, తిరుమల డీఐ వెంకటాద్రి నాయుడు పాల్గొన్నారు' అని టీటీడీ తెలిపింది. ఈ బస్సును టీటీడీ భక్తుల కోసం ధర్మ రథాల కింద ఉచితంగానే అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉంది.

రెండు రోజుల క్రితం మరో భక్తుడు టీటీడీకి కానుకను అందించారు. 'తిరుపతికి చెందిన టాటా మోటార్స్ వరలక్ష్మీ ఆటో మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టీటీడీకి రూ.5.06 లక్షలు విలువైన టాటా ఏస్ ప్రో వాహనాన్ని విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు శ్రీవారి ఆలయం ఎదురుగా వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పేష్కార్ శ్రీ రామ కృష్ణ కు తాళాలను అందజేశారు' అని టీటీడీ ఒక ప్రకటనలో తెలియజేసింది. 'తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయంలో బుధవారం శాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్టను నిర్వహించారు. ఉదయం యాగశాలలో అకల్మష ప్రాయశ్చిత్తం, పంచగవ్య ప్రాసన చేపట్టారు. అనంతరం కల్యాణ మండపం నందు స్నపన తిరుమంజనం, శాత్తుమొర, ఆస్థానం చేపట్టారు. సాయంత్రం ఉత్సవ మూర్తులకు తిరువీధి ఉత్సవం చేపట్టారు. రాత్రి యాగశాలలో పలు వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం మూలవర్లకు, ఉత్సవర్లకు ఉప సన్నిధిలో పవిత్ర సమర్పణ చేపడుతారు. అనంతరం విమాన ప్రాకరం, ధ్వజస్తంభం, మాడవీధులలోని శ్రీ మఠం ఆంజనేయ స్వామి వారి ఆలయం వరకు తిరువీధి ఉత్సవం చేపడుతారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ పెద్ద జీయర్, శ్రీ శ్రీ చిన్న జీయర్లు, టిటిడి డిప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ లు, ఆలయ ఇన్స్పెక్టర్లు , అర్చకుల, భక్తులు పాల్గొన్నారు' అని తెలిపారు.

# పంటి నొప్పితో ఆస్పత్రికి వెళ్లిన మహిళ.. నాలుగు రోజుల్లో ప్రాణమే పోయింది..

కాకినాడ: పంటి నొప్పితో ఆస్పత్రికి వెళ్లిన మహిళ ప్రాణాలు కోల్పోయిన ఘటన కలకలం రేపింది. కాకినాడ జిల్లాలో ఈ ఘటన జరగ్గా.. డెంటిస్ట్ నిర్లక్ష్యం వల్లే ఆమె చనిపోయిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన రమణయ్యపేట శివారు గైగోలుపాడులో జరిగింది. కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట గైగోలుపాడుకు చెందిన మేడిశెట్టి దుర్గాభవానీ పిప్పి పన్ను నొప్పితో బాధపడుతున్నారు. ఆమె గత నెల 30న రాత్రి సర్పవరం జంక్షన్‌లో ఉన్న ఓ ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ పరిశీలించిన మహిళా డాక్టర్ ఆరు పళ్లకు ఇంజెక్షన్లు ఇచ్చి.. ఒకేసారి వాటిని తొలగించారు. ఆ తరువాత కాటన్ పెట్టి ఇంటికి పంపించారు.



ఇంటికి వెళ్లిన తర్వాత దుర్గాభవానీకి పళ్ల నుంచి రక్తం వస్తోంది. ఆ తర్వాత ఆమెకు వాంతులు కావడంతో వైద్యం చేసిన డాక్టర్‌ను ఫోన్ ద్వారా సంప్రదిస్తే ఆమె స్పందించలేదని కుటుంభసభ్యులు ఆరోపించారు. దీంతో దుర్గాభవానిని అర్థరాత్రి సమయంలో స్థానికంగా ఉన్న మరో ఆస్పత్రిలో చేర్పించారు. ఆమె మూడు రోజులు చికిత్స పొందినా ఆరోగ్య పరిస్థితి మెరుగపడేలదు. మంగళవారం ఆమె పరిస్థితి విషమించగా.. డాక్టర్లు పరీక్షలు చేశారు. ఆమెకు బోన్‌మ్యారో క్యాన్సర్ ఉందని గుర్తించారట. అలాగే మెదడులో రక్తస్రావం కావడంతో ఆమె బ్రెయిన్ డెడ్ అయినట్టు డాక్టర్లు తేల్చారు. సోమవారం రాత్రి తనతో మాట్లాడిన భార్య మంగళవారం ఉదయానికి చనిపోవడం ఏంటని భర్త వెంకటరమణ ప్రశ్నిస్తున్నారు. ఆమెకు క్యాన్సర్ ఉందని తనకు తెలియదంటున్నారు.. ఒక్కరోజులోనే బ్రెయిన్ డెడ్ ఎలా అయ్యిందో చెప్పాలంటున్నారు. తన భార్య మరణానికి కారణమైన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఈ మేరకు ఆస్పత్రి దగ్గర మహిళ కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. దుర్గాభవానికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.. వాళ్ల భవిష్యత్ ఏంటని భర్త ప్రశ్నిస్తున్నారు. అసలు తన భార్య క్యాన్సర్ వచ్చి రెండు రోజుల్లోనే ఎలా చనిపోయారో చెప్పాలన్నారు. దుర్గాభవానికి ఒకటి, రెండు పనులు నొప్పి అని చెప్పారని.. కానీ డాక్టర్ మాత్రం ఆరు పళ్లను తొలగించారని ఆరోపించారు.

# రూమ్ ఆన్‌లైన్‌లో బుక్ చేస్తున్నారా..

తిరుమల: కలియుగ దైవం తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల్ని మాయమాటలతో మోసగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది టీటీడీ. ఈ మేరకు ఓ భక్తురాలి ఫిర్యాదు చేసిన అంశాన్ని టీటీటీ ప్రకటనలో తెలిపింది. 'గత వారం రోజుల క్రితం భక్తురాలు ఊర్వశి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గూగుల్ ద్వారా వసతి కోసం వెతికే క్రమంలో శ్రీనివాసం రెస్ట్ హౌసెస్ అనే వెబ్ సైట్ లో ఇచ్చిన మొబైల్ నెంబర్ 8062180322 ను సంప్రదించగా, అభిమన్యు అనే వ్యక్తి తాను శ్రీనివాసం కాంప్లెక్స్ లో రిసెప్షన్ కి చెందిన వాడినని తప్పుడు సమాచారంతో పరిచయం చేసుకున్నాడు. సదరు భక్తురాలికి వసతి కల్పిస్తామని నమ్మబలికి కొంత మొత్తాన్ని వసూలు చేశాడు. డబ్బు చెల్లిస్తే వసతి టికెట్ ను పీడీఎఫ్ పంపిస్తామని హామీ ఇచ్చాడు. డబ్బు తీసుకున్న తర్వాత సదరు నిందితుడు తన ఫోన్ కాల్స్ , వాట్సాప్ మేసేజ్ లకు స్పందించకుండా మోసం చేశాడు. దీంతో నకిలీ వెబ్ సైట్ ద్వారా మోసపోయానని గ్రహించిన సదరు భక్తురాలు 1930 క్రైమ్ హెల్ప్ లైన్ కు, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు' అని టీటీడీ తెలిపింది.

'ఇటీవల టీటీడీ సేవల పేరుతో నకిలీ వెబ్ సైట్లు ద్వారా భక్తులను మోసం చేస్తున్న ఘటనలు అధికమయ్యాయి. ఈ నేపథ్యంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి సూచించింది. భక్తులను అనుమాస్పద వ్యక్తులు, దళారులు ప్రలోభ పెడితే ముందుగా టిటిడి విజిలెన్స్ విభాగానికి చెందిన సదరు నెంబర్ కు 08772263828 ఫోన్ చేసి అనుమానాలను భక్తులు నివృత్తి చేసుకోవాలని టిటిడి సూచించింది. నకిలీ దర్శన టికెట్లు, వసతి పేరుతో దందా చేస్తే వెంటనే సదరు మోసపూరిత వ్యక్తులు, దళారుల వివరాలను ఫోన్ చేసి టిటిడి విజిలెన్స్ దృష్టికి తీసుకురావాలి' అని టీటీడీ కోరింది.

# ఓ భార్యాభర్త ఎంట్రీతో, మొత్తం తలకిందులు!

ఆమె వయసు 31 సంవత్సరాలు.. పెళ్లైంది కానీ, వైవాహిక బంధం సాఫీగా జరగలేదు. సంసారాలు సాఫీగా సాగుతాయి. కారణాలు తెలియదు కానీ, ఆమె కాపురం మాత్రం అనుకున్న విధంగా సాగలేదు. భర్తతో అభిప్రాయ భేదాలు తలెత్తాయి. విడిగా ఉండాలనుకున్నారు. విడిపోవాలని నిర్ణయించుకున్నారు, విడాకులు తీసుకున్నారు. ఇప్పుడు ఎవరి బతుకులు వారివి. అయితే భర్త దూరమైనా సరే ఎలాగోలా జీవితాన్ని నెట్టుకుని వస్తున్న ఆమె జీవితంలోకి ఇద్దరు దంపతులు ప్రవేశించారు. వారి ఎంట్రీతో ఆమె జీవితం మారిపోయింది.. పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సి వస్తోంది..

పోలీసులు చెప్తున్న వివరాల ప్రకారం.. గొల్లపూడి ప్రాంతానికి చెందిన ఓ 31 ఏళ్ల మహిళ.. భర్తతో విడాకులు తీసుకుని జీవిస్తున్నారు. ఈమెకు అయోధ్య నగర్‌లో ఉండే రామలక్ష్మి అనే మహిళ పరిచయమైంది. మాటలతో మొదలైన పరిచయం కాస్తా నమ్మకంగా మారిపోయింది. ఈ మాటల మధ్యలోనే ఈ మహిళకు పెళ్లై, విడాకులు పొందిన సంగతిని రామలక్ష్మి తెలుసుకుంది. సానుభూతి మాటలు కురిపించింది. భర్తకు దూరమై ఈ సంఘంలో ఒంటరిగా బతకడం చాలా కష్టమంటూ సానుభూతి ప్రదర్శించింది రామలక్ష్మి. జీవితం సాఫీగా గడవాలంటే ప్రభుత్వ ఉద్యోగం ఉంటే మంచిదని కల్లబొల్లి కబుర్లు చెప్పింది. తన భర్త సాంబశివరావు సివిల్ ఇంజనీర్ అని.. అతనికి మంచి పరిచయాలు ఉన్నాయని రామలక్ష్మి నమ్మబలికింది. తన భర్తకు ఉన్న పరిచయాలతో సెక్రటేరియట్లో ఉద్యోగం ఇప్పిస్తామని ఆశ చూపించింది. దీంతో రామలక్ష్మి మాయమాటలకు వివాహిత పూర్తిగా బుట్టలో పడిపోయింది.

సచివాలయంలో ఉద్యోగం ఇప్పిస్తామని అనగానే.. ఈ ఏడాది మార్చి నెలలో రూ.6 లక్షలు రామలక్ష్మి, సాంబశివరావు దంపతులకు వివాహిత చెల్లించింది. ఆ తర్వాత పంచాయత్‌రాజ్ శాఖలో ఆమెకు.. జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం వచ్చినట్లు దంపతులు ఇద్దరూ అపాయింట్‌మెంట్ ఇచ్చారు. ఈ అపాయింట్‌మెంట్ ఆర్డర్ తీసుకుని ఉద్యోగంలో చేరడానికి వెళ్లిన వివాహితకు ఊహించని షాక్ తగిలింది. ఆ అపాయింట్‌మెంట్ లెటర్ పరిశీలించిన అధికారులు.. అది బోగస్ అని తేల్చారు. దీంతో ఈ విషయమై వివాహిత రామలక్ష్మి దంపతులను నిలదీసింది. దీంతో ఏదో మాయమాటలు చెప్పి తప్పించుకో వాలనుకున్న దంపతులు.. ఎక్కడో తప్పు జరిగిందని.. మరో లక్ష ఇస్తే ఉద్యోగం వస్తుందని మళ్లీ ఆశ పెట్టారు. దీంతో వివాహిత మరో లక్ష రూపాయలను జులై పదో తేదీ చెల్లించారు. అలా మొత్తం ఏడు లక్షలు రూపాయలు చెల్లించినప్పటికీ ఎలాంటి ఉద్యోగం రాలేదు. రోజులేమో గడిచిపోతున్నాయి.

దీంతో ఆ మహిళ.. సాంబశివరావును గట్టిగా నిలదీయటంతో.. అతను ఆమె పట్ల అనుచితంగా ప్రవర్తించడం మొదలుపెట్టాడు. జాబ్ సిద్ధంగా ఉందని.. అయితే తన కోరిక తీరిస్తేనే ఉద్యోగం వస్తుందంటూ లొంగదీసుకునే ప్రయత్నం చేశాడు. దీంతో బాధితురాలు సోమవారం రాత్రి.. అజిత్‌సి ంగ్‌నగర్ పోలీసులను ఆశ్రయించారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు రామలక్ష్మి, సాంబశివ రావులపై కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలెట్టారు.



# ‘ఘాటి’ సెన్సార్ రిపోర్ట్..

అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందిన ఘాటీ సినిమా సెప్టెంబర్ 5న విడుదల కానుంది. తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుని సర్టిఫికెట్ పొందింది. అయితే సెన్సార్ బోర్డు సుమారు 9 సీన్లపై అభ్యంతరం తెలిపింది. హింస్మాతక సీన్స్, అభ్యంతరకర పదాలను తొలగించి, కొన్ని చోట్ల రీప్లేస్ చేయాలని సూచించింది. ముఖ్యంగా అనుష్క మెడ కోసే సీన్, స్కూల్ పిల్లలు గంజాయి వాడుతున్న సన్నివేశం, పదే పదే కత్తిపోట్లు చూపిన విజువల్స్‌ను రీప్లేస్ చేశారు.

అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోన్న తాజా చిత్రం ‘ ఘాటి ’. యాక్షన్, క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రం ఈ నెల ఐదో తేదీన విడుదల కాబోతుంది. ఎన్నో వాయిదాలు పడుతూ వచ్చిన ఈ చిత్రం ఎట్టకేలకు రిలీజ్ కాబోతుండంతో అనుష్క ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మూవీకి సంబంధించి రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్స్, గ్లింప్స్, టీజర్, ట్రైలర్ అంచనాలను భారీగా పెంచేశాయి. రిలీజ్‌కి ఇంకా రెండు రోజుల సమయమే ఉన్న వేళ ‘ఘాటి’ తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ జారీచేసింది. మూవీ అద్భుతంగా ఉందని సెన్సార్ బోర్డు సభ్యులు ప్రశంసలు కురిపించినట్లు తెలుస్తోంది. అలాగే కొన్ని సీన్లకు కట్ చెప్పారట.

‘ఘాటి’కి సంబంధించి తొమ్మిది సీన్లపై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కథా పరంగా ఇందులో కొన్ని హింసాత్మక సన్నివేశాలు ఉన్నాయి. అనుష్క బస్సులో ఓ వ్యక్తి మెడను కోసే సీన్ ఎంత భయంకరంగా ఉందో టీజర్‌లో కనిపిస్తోంది. తాజాగా ఆ సీన్‌పై సెన్సార్ బోర్డు అభ్యంతరం తెలిపిందట. దీంతో ఆ సీన్‌ని రీప్లేస్ చేసినట్ల తెలుస్తోంది. సెన్సార్ బోర్డు కట్ చెప్పిన సీన్లను రీప్లేస్ చేసేందుకు యూనిట్ అంగీకరించడంతో చివరికి సర్టిఫికెట్ జారీచేశారు. అలాగే ప్రారంభంలో వచ్చే వాయిస్ ఓవర్ చేర్చాలని, గంజాయి వాడకాన్ని హెచ్చరిస్తూ ఇచ్చే టెక్స్ట్ ఫాంట్ సైజ్ పెంచాలని సూచించగా మేకర్స్ అంగీకరించారు.

అంతేకాకుండా ఈ మూవీలో వాడిన ఓ అభ్యంతకర పదంతో పాటు దాని సబ్ టైటిల్‌ని కూడా మ్యూట్ చేయాలని సెన్సార్ బోర్డు ‘ఘాటి’ టీమ్‌కి సూచించింది. ఓ సీన్‌లో పదే పదే కత్తితో పొడిచినట్లు చూపించిన విజువల్స్‌ని కాస్త కట్ చేశారు. అలాగే స్కూల్ పిల్లలు గంజాయి తాగుతున్నట్ల చూపించే సీన్‌ని మరో సీన్‌తో రీప్లేస్ చేశారు. సెన్సార్ బోర్డు చెప్పిన కట్స్‌కి కొన్ని రీప్లేస్ చేయగా మొత్తంగా 11 సెకన్ల నిడివి తగ్గింది. ఓవరాల్‌గా 156 నిమిషాలు అంటే 2 గంటల 36 నిమిషాల నిడివితో ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ జారీచేసింది. ఈ మూవీతో తమిళ హీరో విక్రమ్ ప్రభు టాలీవుడ్‌కి ఎంట్రీ ఇస్తున్నాడు. గంజాయి నేపథ్యంలో సాగే ఈ చిత్రాన్ని క్రిష్ తనదైన శైలిలో తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తేనే తెలుస్తోంది. ‘వేదం’ తర్వాత అనుష్క, క్రిష్ కాంబినేషన్లో వస్తోన్న చిత్రం కావడంతో దీనిపై భారీ అంచనాలున్నాయి.



# ఓజీ టెన్షన్ పెడుతున్న ఓవర్ హైప్..

ఓజీ.. ఓజీ.. ఇప్పుడు ఎక్కడ విన్నా ఇదే పేరు వినిపిస్తోంది. ఈ సినిమాకి ఉన్న హైప్ చూస్తుంటే.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరియర్‌లోనే హయ్యెస్ట్ వసూళ్లను రాబట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకూ పవన్ కళ్యాణ్ స్టార్ హీరో రేంజ్ అనుభవించినా.. స్టార్ హీరోల లిస్ట్‌లో ఉన్నా.. లెక్కల పరంగా చూస్తే కలెక్షన్ల విషయంలో వెనుకపడే ఉన్నారు. ఆ విషయాన్ని మనం చెప్పడం కాదు.. స్వయంగా ఆయనే ఒప్పుకున్నమాట. నా సినిమాలు పెద్దగా ఆడవు.. మిగతా హీరోలతో నేను పోటీ పడలేను అని. కానీ ఈసారి ఓజీ చిత్రంతో బాక్సాఫీస్ బద్దలవ్వడం అయితే ఖాయంగా కనిపిస్తోంది.

సెప్టెంబర్ 25న ఈ సినిమా సింగిల్‌గా రిలీజ్ అవుతోంది. పోటీలో ఉంటుందనుకున్న బాలకృష్ణ అఖండ 2 వాయిదా పడటంతో ఓజీ రూ.200 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ఇదే జరిగితే.. పవన్ కళ్యాణ్ తొలిసారి రూ.200 కోట్లను కొల్లగొట్టినట్టే. ఓజీ ఫస్ట్ లుక్స్ మొదలు.. గ్లింప్స్, టీజర్, సాంగ్స్ ఇలా ప్రతిదీ హైప్‌ని పెంచేదిగానే ఉంది. ఇంతవరకూ అంతా బాగానే ఉంది కానీ.. ఎప్పుడైతే ఒక సినిమాపై విపరీతమైన అంచనాలతో థియేటర్స్‌కి వెళ్లామో.. అక్కడ అంతకుమించిన అద్భుతం జరిగితేనే మనం పైన అనుకున్న లెక్కల్ని దాటగలం. ఏమాత్రం తేడా వచ్చినా కూడా అంచనాలు తలకిందులౌతాయి అనడంలో సందేహం లేదు.

ఎందుకంటే ఒక సినిమాకి హైప్ రావడం అనేది ఎంత ముఖ్యమో.. ఓవర్ హైప్ వచ్చినా కూడా అంతే ప్రమాదం. గతంలో వచ్చిన ఓవర్ హైప్ చిత్రాలే వీటికి ఉదాహరణలు. ఆంధ్రావాలా, అజ్ఞాతవాసి, సాహో, స్పైడర్.. నిన్నగాక మొన్న వచ్చిన కూలీ ఈ సినిమాలన్నీ ఓవర్ హైప్‌తో రిలీజ్ అయ్యి.. బొక్కబోర్లా పడ్డ చిత్రాలే. అయితే అన్ని సినిమాలూ ఇలాగే అవుతాయని చెప్పలేం కానీ.. మిగతా సినిమాల సంగతి పక్కనపెట్టి.. పవన్ కళ్యాణ్ గత చిత్రాలను చూసినా కూడా ఓవర్ హైప్ వల్ల ఇమేజ్ పెరగడం కంటే డ్యామేజ్ అయిన సందర్భాలే ఎక్కువ.

పవన్ కళ్యాణ్ కెరియర్‌లో జల్సా, అత్తవారింటికి దారేది చిత్రాలు బ్లాక్ బస్టర్ హిట్లుగా నిలిచాయి. ఈ రెండు సినిమాలకు దర్శకత్వం వహించింది ఆయన మిత్రుడు త్రివిక్రమ్ శ్రీనివాస్. ఖుషీ హిట్ తరువాత.. జానీ, గుడుంబా శంకర్, బాలు, బంగారం, అన్నవరం.. వరుసగా వచ్చిన ఈ చిత్రాలన్నీ ఫ్లాప్‌లే. ఇలాంటి తరుణంలో పవన్ కళ్యాణ్ పని ఇక అయిపోయిందిలే అనుకున్న నేపథ్యంలో ట్రబుల్ షూటర్‌గా వచ్చిన త్రివిక్రమ్.. పవన్ కళ్యాణ్‌కి ‘జల్సా’ చిత్రంతో ఉపశమనం ఇచ్చారు. ఆ తరువాత మళ్లీ.. పులి, తీన్ మార్ వంటి ఫ్లాప్‌లు, గబ్బర్ సింగ్ హిట్.. కెమెరామెన్ గంగతో రాంబాబు ఫ్లాప్.. ఇలా పడుతూ లేస్తూ సాగుతున్న పవన్ కళ్యాణ్ కెరియర్‌లో ‘అత్తారింటికి దారేది’ అనే సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్‌ని ఇచ్చారు త్రివిక్రమ్.

# ఒంట్లో బాలేకపోతే ఇంట్రెస్ట్ ఎలా వస్తుంది?

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా ‘కిష్కింధపురి’. కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ హారర్ థ్రిల్లర్‌ను షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు నిర్మించారు. ఈ చిత్రాన్ని సెప్టెంబరు 12న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ప్రమోషన్స్ లో భాగంగా బుధవారం మూవీ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో చిత్ర బృందం సినిమాకి సంబంధించిన విషయాలను పంచుకున్నారు.

‘కిష్కింధపురి’ ఈవెంట్ కు బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ తో పాటుగా దర్శక నిర్మాతలు హాజరయ్యారు. అనుపమ చాలా డల్ గా, నీరసంగా కనిపించారు. ఇదే విషయాన్ని మీడియా మిత్రులు ప్రస్తావించారు. ‘ఇంట్రెస్ట్ లేకుండా వచ్చినట్లు కనిపిస్తున్నారు. కారణమేంటి?’ అని ప్రశ్నించగా.. గత కొన్ని రోజులుగా తాను జ్వరంతో బాధపడతున్నట్లు అనుపమ వెల్లడించారు. “నాకు ఒంట్లో బాగాలేదండీ. జ్వరం వచ్చింది అండి. ఇంకెలా ఇంట్రెస్ట్ వస్తుంది. ఒంట్లో బాగాలేకపోయినా మన సినిమాని ప్రమోట్ చేయాలి కదా అని వచ్చేశాను” అని అనుపమ తెలిపారు.

అనుపమ పరమేశ్వరన్ తాను నటించే సినిమాలను ప్రమోట్ చేయడానికి ఎప్పుడూ ముందే ఉంటారు. ఇటీవల ‘పరదా’ సినిమాకి కూడా బాగానే ప్రచారం చేశారు. లేడీ ఓరియెంటెడ్ సినిమాలు అంటే అందరికి చిన్న చూపు అని, కనీసం థియేటర్లు కూడా దొరకవు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగస్టు 22న రిలీజైన ఈ సినిమా ఫ్లాప్ అయింది. నెగెటివ్ రివ్యూలపై అనుపమ అసహనం వ్యక్తం చేశారు. కమర్షియల్ సినిమాలలో 1000 తప్పులు ఉన్నా పట్టించుకోరని, అదే వుమన్ సెంట్రిక్ ఫిల్మ్ కాబట్టి అన్నీ భూతద్దం పెట్టి వెతుకుతారని ఆవేదన చెందారు. ఇప్పుడు ‘కిష్కింధపురి’ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో మూడీగా కనిపించడంతో, ‘పరదా’ ఫలితం ఆమెను నిరాశకు గురిచేసిందేమో అని అందరూ అనుకున్నారు. మరోవైపు హీరో హీరోయిన్ల మధ్య చిన్న ఇగో వార్ నడుస్తోందని ఈ మధ్య రూమర్స్ వినిపించాయి. అయితే అనుపమ జ్వరంతోనూ ప్రమోషన్స్ లో పాల్గొని వాటికి చెక్ పెట్టారు. ఆమె డెడికేషన్ ను మెచ్చుకోవాలంటూ అభిమానులు కామెంట్స్ చేశారు.







# నాంపల్లి కోర్టుకు నాగార్జున, నాగ చైతన్య..

టాలీవుడ్ సీనియర్ హీరో అక్కినేని నాగార్జున తెలంగాణ మంత్రి కొండా సురేఖపై పరువు నష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. సమంత, నాగ చైతన్య విడాకులపై గతంలో మంత్రి చేసిన వ్యాఖ్యలతో తమ కుటుంబ పరువు ప్రతిష్ఠలకు భంగం వాటిల్లందరూ అక్కినేని ఫ్యామిలీ కోర్టుని ఆశ్రయించింది. ప్రస్తుతం ఈ కేసు విచారణలో ఉండగా.. బుధవారం నాగార్జున, ఆయన కుమారుడు నాగ చైతన్య కలిసి నాంపల్లి లోని మనోరంజన్ కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ముందు తమ స్టేట్‌మెంట్ ను రికార్డ్ చేశారు. అనంతరం నాగార్జున మీడియాతో మాట్లాడుతూ తాను వేసిన పరువు నష్టం దావా కేసు విషయంలో కోర్టుకు వచ్చినట్లు తెలిపారు. న్యాయస్థానంలో కేసు విచారణ జరుగుతోందని అన్నారు.

నాగ చైతన్య, సమంత విడాకులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కారణమంటూ మంత్రి కొండా సురేఖ గతంలో తీవ్ర ఆరోపణలు చేశారు. అక్కినేని ఫ్యామిలీకి చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేయకుండా ఉండటానికి సమంతను కేటీఆర్ దగ్గరికి పంపించేందుకు హీరో నాగార్జున, నాగ చైతన్య బలవంతపెట్టారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అందుకు సమంత నిరాకరించడం విడాకులకు దారితీసిందని ఆరోపించారు. అక్కినేని కుటుంబాన్ని, సమంతను ప్రస్తావిస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. కొండా సురేఖ వ్యాఖ్యలపై అక్కినేని నాగార్జున తీవ్రంగా స్పందించారు. మంత్రి వ్యాఖ్యలను తప్పుబడుతూ పరువు నష్టం దావా కేసు వేశారు.


బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు జాగ్రత్తగా మాట్లాడాలని, సముచితమైన పదజాలాన్ని ఉపయోగించాలని నాగార్జున సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. “సురేఖ వ్యాఖ్యలని తీవ్రంగా ఖండిస్తున్నాను. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలని, మీ ప్రత్యర్థులని విమర్శించేందుకు వాడుకోకండి. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలని గౌరవించండి. బాధ్యత గలిగిన పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవలిసిందిగా కోరుతున్నాను” అని నాగార్జున పేర్కొన్నారు. అమల అక్కినేని, నాగ చైతన్య, అఖిల్ సైతం కొండా సురేఖ కామెంట్స్ పై తీవ్రంగా స్పందించారు. ఈ క్రమంలోనే ఆమెపై పరువు నష్టం దావా వేశారు.

కొండా సురేఖ రాజకీయ దురుద్దేశంతో తమ ఫ్యామిలీపై నిరాధార వ్యాఖ్యలు చేసారని, వాటి వల్ల తమ కుటుంబంపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయని నాగార్జున నాంపల్లి కోర్టుని ఆశ్రయించారు. తమ పరువుకు నష్టం కలిగించేలా, తమ కుటుంబ గౌరవాన్ని ప్రతిష్టను దెబ్బతీసేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆమెపై తక్షణమే చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాయస్థానాన్ని కోరారు. కొండా సురేఖ మాట్లాడిన వీడియో క్లిప్పింగ్స్ ను కోర్టుకు సమర్పించారు. పరువు నష్టం దావా కేసులో ఇదివరకే అక్కినేని ఫ్యామిలీ అంతా కోర్టుకు హాజరై వాంగ్మూలం ఇచ్చారు. మంత్రి కొండా సురేఖ కూడా నాంపల్లి స్పెషల్ కోర్టులో విచారణకు హాజరయ్యారు. గత కొన్ని నెలలుగా ఈ కోర్టులో ఈ కేసు విచారణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో నాగార్జున, నాగచైతన్య బుధవారం కోర్టుకు వచ్చి మరోసారి తమ స్టేట్మెంట్ రికార్డ్ చేశారు.

# కెన్యా మంత్రిని కలిసిన జక్కన్న..

దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి , సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కాంబినేషన్లో తెరకెక్కుతోన్న ప్రతిష్ఠాత్మక చిత్రం SSMB29’. ఫారెస్ట్ యాక్షన్ అడ్వెంచర్‌గా ఈ చిత్రంలో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా, మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ ఆఫ్రికా దేశాల్లోని అడవుల్లో జరుగుతోంది. అయితే ఈ సినిమాకి సంబంధించి అఫీషియల్ అప్డేట్ నవంబర్లో రిలీజ్ చేస్తామని రాజమౌళి వెల్లడించారు. దీంతో జక్కన్న ఇచ్చే అప్‌డేట్ ఎలా ఉండబోతుందా అని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు.


రాజమౌళి కెన్యా దేశ మంత్రి ముసాలియా ముదావాదిని కలిశారు. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం కెన్యాలో జరుగుతుండటంతో ఆయన్ని రాజమౌళి మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందుకు సంబంధించి వివరాలను ముసాలియా సోషల్‌మీడియా ద్వారా షేర్



చేసుకున్నారు. ‘సినీ ఇండస్ట్రీలో రాజమౌళి 20 ఏళ్లుగా కొనసాగుతున్నారు. ఆయన ఎంతో శక్తివంతమైన కథనాలు, సంస్కృతి, సంప్రదాయాల్ని ప్రపంచానికి చాటి చెబుతున్నారు. రాజమౌళికి చెందిన 120 మందితో కూడిన టీమ్ ఈస్ట్ ఆఫ్రికాలోని వివిధ లొకేషన్లు పరిశీలించి చివరికి కెన్యాని సెలక్ట్ చేసుకున్నారు. 95 శాతం ఆఫ్రికన్ సన్నివేశాలు ఇక్కడే షూట్ చేయనున్నారు. మసాయి మరా విస్తారమైన మైదానాలు, నైవాషా సౌందర్యం, సాంబురు యొక్క ల్యాండ్ స్కేప్స్, అంబోసెలి ప్రకృతి దృశ్యాలు.. ఇవన్నీ ఇప్పుడు ఆసియాలోనే అతిపెద్ద సినిమా నిర్మాణంలో భాగమయ్యాయి. 120 కంటే ఎక్కువ దేశాల్లో విడుదల కానున్న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా వంద కోట్ల మంది ప్రేక్షకులకు చేరువ కానుంది. ప్రపంచ వేదికపై కెన్యా అందాలు, ఆతిథ్యాన్ని, సుందరమైన దృశ్యాల్ని చూపించడంలో సినిమా మరింత శక్తివంతంగా పనిచేస్తుంది. SSMB29’ క్రూ ఇక్కడ షూటింగ్ చేసుకుని తిరిగివెళ్తోన్న సమయంలో ఈ చిత్రం ద్వారా ప్రపంచానికి తన కథని చెప్పుకోవడానికి కెన్యా, గర్వంగానూ, సిద్ధంగానూ ఉంది’ అని ట్వీట్ చేశారు. ‘ఆర్ఆర్ఆర్’తో ఆస్కార్ అందుకున్న రాజమౌళి తాజాగా చిత్రంతో తెలుగు సినిమా ఖ్యాతిని అన్ని ఖండాలకు వ్యాప్తి చెందేలా చేస్తున్నారని నెటిజన్లు కొనియాడుతున్నారు. ఇప్పటివరకు ఏ భారతీయ చిత్రానికి సాధ్యం కాని రీతిలో 120 దేశాల్లో, 100 కోట్ల మంది ప్రేక్షకులకి చేరువయ్యేలా ప్లాన్ చేయడం అంటే మాటలు కాదని.. ఇలాంటి అరుదైన రికార్డు రాజమౌళి ఒక్కడికే సాధ్యమని అంటున్నారు. ఇకనుంచి హాలీవుడ్ చిత్రాలు కూడా టాలీవుడ్‌ని స్ఫూర్తిగా తీసుకోవడం ఖాయమని అంటున్నారు.

# ప్రేతాత్మలకే వణుకు..

కౌశిక్ పగళ్లపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ హార్రర్ థ్రిల్లర్‌కి సంబంధించి గతంలో రిలీజైన టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా విడుదల చేసిన ట్రైలర్ అంతకుమించి భయాన్ని కలిగిస్తోంది. విడుదలకు మరో తొమ్మిది రోజుల సమయమే ఉండటంతో మేకర్స్ ప్రమోషన్ల జోరు పెంచారు. హారర్ థ్రిలర్‌గా తెరకెక్కుతోన్న ‘కిష్కిందపురి’ ట్రైలర్ ప్రేక్షకులకి వణుకు పుట్టించేలా ఉంది. 1989 కాలంలో సువర్ణమాయ అనే భవనం చుట్టూ ఈ కథ నడుస్తుంది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. దెయ్యలపై రీసెర్చ్ చేసేందుకు భవనంలోకి వెళ్లిన హీరో, హీరోయిన్ అండ్ గ్యాంగ్‌కి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి, దెయ్యాల వల్ల వాళ్లు ఎదుర్కొన్న సవాళ్లు, వాళ్లందరి అందులో నుంచి ఎలా బయటపడ్డారు, హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్‌కి ఏమైంది అన్న అంశాలు మంచి థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేలా కనిపిస్తున్నాయి. బెల్లంకొండ శ్రీనివాస్ చాలా డైనమిక్‌గా, ఎనర్జిటిక్ యాటిట్యూడ్‌తో కనిపిస్తున్నాడు.‘రాక్షసుడు’తో మంచి హిట్ అందుకున్న శ్రీనివాస్, అనుపమ జోడీ ఈ చిత్రంతో తమది హిట్ పెయిర్ అని మరోసారి నిరూపించుకునేలా కనిపిస్తోంది.



# బండి సరోజ్‌కి హీరోయిన్ కౌంటర్..





డైరెక్టర్ కమ్ యాక్టర్ బండి సరోజ్ కుమార్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. ఇండిపెండెండ్ సినిమాలు తీసి, యూట్యూబ్ లో రిలీజ్ చేస్తూ టాలీవుడ్ న్యూ ట్రెండ్ క్రియేట్ చేసారు. బోల్డ్ డైలాగ్స్, బోల్డ్ సీన్లతో ఫుల్ పాపులారిటీ సంపాదించు కున్నారు. తన సినిమాలతోనే కాదు, రియల్ లైఫ్ యాటిట్యూడ్ తోనూ వార్తల్లో నిలిచే సరోజ్.. ఇటీవల ‘మోగ్లీ’ సినిమా విషయంలో సరోజ్ ఓ వివాదంలో చిక్కుకున్నారు. దీనిపై తాజాగా విశాఖ హీరోయిన్ రేఖా భోజ్ స్పందించారు. యాంకర్ సుమ కొడుకు రోషన్ కనకాల హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘మోగ్లీ 2025’. కలర్ ఫోటో ఫేమ్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బండి సరోజ్ కుమార్ విలన్ గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే విడుదలైన సరోజ్ ఫస్ట్ లుక్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇటీవల వచ్చిన గ్లింప్స్ లో రెండు షాట్స్ లో మాత్రమే కనిపించినా.. మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. “షేర్ ఖాన్ వచ్చేత్తున్నాడు రెడీగా ఉండు” అంటూ తన పెరఫార్మన్స్ తో ఆకట్టుకున్నారు. అయితే తన గురించి నెటిజన్లు పెట్టిన కామెంట్స్ ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అడ్మిన్స్ డిలీట్ చేశారని సరోజ్ ఆరోపణలు చేయడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. “మోగ్లీ’ సినిమా కోసం 8 నెలలు నా సమయాన్ని ఇచ్చాను. నా సర్వస్వం ధారపోశాను. రెమ్యునరేషన్ లేకుండా ప్రాణం పెట్టి నటించాను. కానీ నాకు వస్తున్న రిసెప్షన్ చూసి ముందు థంబ్ నెయిల్స్ మార్చారు. తర్వాత కామెంట్స్ ఆఫ్ చేశారు. 400కి పైగా కామెంట్స్ డిలీట్ చేశారు” అంటూ బండి సరోజ్ కుమార్ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. ఆ తరువాత ప్రాబ్లమ్ సాల్వ్ అయిందంటూ వాటిని డిలీట్ చేశారు. దీనికి కౌంటర్ గా రేఖా భోజ్ పేస్ బుక్ లో ఓ పోస్ట్ పెట్టారు. కర్మ సిద్ధాంతాన్ని గుర్తు చేస్తూ పరోక్షంగా సరోజ్ కుమార్ పై సెటైర్లు వేశారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001

Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,